# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 17, అక్టోబర్ 2022 | 16 పేజీలు


## అందుబాటులో ఉంటూ.. అగ్రస్థానంలో నిలిపా



- ప్రజల ప్రేమాభిమానాలతోనే ఈ స్థాయికి చేరుకున్నా
- మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపెట్టా
- క్యాంపు కార్యాలయమే నివాసంగా మార్చుకున్నాం
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

రఘునాథపాలెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయాలను పునికి పుచ్చుకొని విద్యార్థి దశ నుంచి ఇప్పటి వరకు ప్రజల 2లో...

## ఊరికి దూరం.. రైతుకు భారం

అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతు వేదికలు రైతులకు అందుబాటులో నిర్మాణాలు చేపట్టకుండా, చాలా చోట్ల ఊరికి దూరంగా నిర్మించారు. దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరు రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో ఆలంకార ప్రాయాలుగా మారాయి. మరి కొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోకపోవడంపై అధికారుల పని తీరు ఎలా ఉందో అద్దం పడుతుంది. మరి కొన్ని చోట్ల రైతు వేదికలను తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పలు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు.

వ్యవసాయ విభాగం, ఖమ్మం ప్రభాతవార్త:

- వేదికలో వెంటాడుతున్న సమస్యలు
- కొన్ని చోట్ల ప్రారంభానికి నోచుకోలేని వేదికలు
- లక్షలు వెచ్చించి, లక్షణంగా వదిలేసి..

ఆలంకార ప్రాయంగా మారిన రైతు వేదికలు

2 లో..






16వ పేజీలో...

## గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష.. ప్రశాంతం

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 81 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో ఖమ్మం జిల్లాలో 58, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు పరీక్ష రాశారు. రెండు జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, అనుదీప్ ఆయా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ టీవీలను పరిశీలించారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 17,366 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 13,428(77.32 శాతం) హాజరయ్యారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 8,851 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 6,611 మంది హాజరైనట్లు ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 81 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- ఖమ్మం జిల్లాలో 58, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 కేంద్రాలలో పరీక్ష రాసిన అభ్యర్థులు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 26,217 మందికి గాను 20,039 మంది హాజరు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు గౌతమ్, అనుదీప్

## ముంచుకొస్తున్న ముహూర్తం

- యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి
- భవన నిర్మాణ పనుల్ని సాగదీయవద్దు
- పరిపాలన సౌలభ్యం కోసమే కలెక్టరేట్
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- నూతన కలెక్టరేట్ పనుల ఆకస్మిక తనిఖీ

వివరాలు 2 లో..



## ఆత్మారాముని భూములు అన్యాక్రాంతం

- దేవుడు "మాన్యం" దేవాలయానికి దక్కేనా..?
- సర్వే జరిపి దేవాలయానికి అప్పగించాలనే కలెక్టర్ ఉత్తర్వులు బుట్టదాఖలు
- దేవాదాయ శాఖ, రెవెన్యూ ఉమ్మడి సర్వే చేయడంలో అలసత్వం
- దేవాలయ ఆదాయానికి గండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మా రామచంద్రస్వామి దేవాలయ భూములు అన్యా క్రాంతం అవుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారు. ఎన్నో సంవత్సరాలుగా శ్రీఆత్మా రామచంద్రస్వామి వారి దేవాలయానికి చెందిన భూములు అన్యాక్రాంతమై

2 లో..



సర్వే అధికారులను అడ్డుకుంటున్న రైతులు(ఫైల్‌ఫోటో)

# ఊరికి దూరం.. రైతుకు భారం

(మొదటి పేజీ తరువాయి..)

రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, వ్యవసాయశాఖ అధికారులను రైతులకు అందుబాటులో తీసుకరావడంతో పాటు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను క్షేత్రస్థాయిలో వివరించేందుకు దోహదపడేలా గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన రైతువేదికలను నిర్మించి, రైతులకు అందుబాటులోకి తీసుకవచ్చింది. కొన్ని గ్రామాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి,క్లస్టర్‌లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రతి రైతు వేదికకు రూ.22 లక్షలతో అన్ని హంగులతో 2021లో నిర్మాణాలు చేపట్టారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతు వేదికలు రైతులకు అందుబాటులో నిర్మాణాలు చేపట్టకుండా, ఊరికి దూరంగా నిర్మించారు. దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా, కేవలం గ్రామ పంచాయతీల వరకే రావడంతో, అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరు రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో ఆలంకార ప్రాయాలుగా మారాయి. మరి కొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోకపోవడం పై అధికారుల పని తీరు ఎలా ఉందో అద్దంపడుతుంది. మరి కొన్ని చోట్ల రైతు వేదికలను తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పలు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు. మరికొన్ని అధికారులు రాని సమయం చూసి,నర్సరీ వాచ్‌మెన్‌లకు విశ్రాంతి గదిలాగా మారిపోయాయి. రైతుల వేదికల ద్వారా వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, అధునిక వ్యవసాయ పద్దతులు, పంటల సాగు కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, రైతుల సమావేశాల ఏర్పాటు, పంటల మార్పిడి పై రైతులకు అవగహనా సదస్సులు,బ్యాంకుల ద్వారా రుణాలతో పాటు రైతులకు కలిగే సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకోవాల్సిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా రైతులకు మెరుగైన సేవలందించేందుకు ఏఈవోలు అందుబాటులో ఉండేందుకు రైతు వేదికలో నీటి కొరత, మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల కరెంట్ సమస్యలు కూడా ఉన్నట్లు తెలిసింది. వాటి నిర్వహణ భారం మోయలేక ఏఈవోలు కొందరు ఆటు వైపు రావడం మానేసినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీల వద్దనే రైతులను కలిసి వెళ్లిపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దూరంగా వేదికలు ఉన్నప్పటికీ రైతులు వ్యయప్రయాసలకు ఓర్చి వస్తే, అప్పటికి అధికారులు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు. ఫోన్‌లో సమస్యలు తెలుసుకోని,రైతులకు సమాధానం చెబుతున్నారని తెలిసింది. దీంతో గ్రామాల్లో ఉన్న రైతు వేదికలు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారిపోయాయని, వాటిలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, రైతులకు నిత్యం అధికారులు రైతు వేదికలో అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ రైతులు కోరుతున్నారు.

# దుమ్ముగూడెం ఆత్మారాముని భూములు అన్యాక్రాంతం

(మొదటి పేజీ తరువాయి..)

దేవాలయ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు భక్తుల నుండి వస్తున్నాయి. దేవుడు మాన్యం దేవాలయానికి దక్కుతుందా అనే సందేహం భక్తుల్లో నెలకొని ఉంది. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఆత్మారామచంద్రస్వామి వారికి ఏకైక దేవాలయం దుమ్ముగూడెం గ్రామంలో ఉంది. ఆనాడు శ్రీరామ చంద్రుడు వనవాసం చేసే సమయంలో పర్ణశాల వద్ద కుటీరాన్ని ఏర్పాటు చేసుకుని దుమ్ముగూడెం గ్రామంలోని దట్టమైన అటవీప్రాంతంలో 1000వేల మంది రాక్షసులను సంహరించాడని పురాణాలు చెప్తున్నాయి. అటువంటి ప్రసిద్ధి గాంచిన ఆత్మారాముడి దేవాలయం దుమ్ముగూడెం గ్రామంలో ఉంది. ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో నిత్య పూజలు, సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా గ్రామస్తులు భక్తులు నిర్వహించేవారు. ఎంతో మంది దాతలు ఉదార స్వభావంతో దేవాలయానికి శాశ్వత స్థిరాస్థి ఉండాలనే ధృకృధంతో తమ భూములను దేవాలయానికి అప్పగించారు. కానీ కాలక్రమేణా దేవాలయానికి చెందిన భూములు అన్యాక్రాంతమై దేవాలయానికి వచ్చే ఆదాయం గండి పడింది.

### -దబ్బనూతుల కొత్తూరులో అన్యాక్రాంతం

శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చెందిన భూములు దుమ్ముగూడెం మండలంలోని దబ్బనూతుల కొత్తూరు గ్రామంలో సర్వే నెంబర్ 36లో సుమారు 49ఎకరాల 18కుంటల విస్తీర్ణం గల భూమి అన్యాక్రాంతం అయ్యింది. కొన్ని సంవత్సరాలుగా అట్టి దేవాలయానికి చెందిన భూమి ద్వారా దేవస్థానానికి ఎటువంటి ఆదాయం రావడం లేదు. అన్యాక్రాంతమైన దేవాలయ భూములపై దుమ్ముగూడెం గ్రామస్తులు, భక్తులు అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆత్మారామచంద్రస్వామి వారి భూములపై ఉమ్మడి సర్వే నిర్వహించాలని దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఉమ్మడిగా సర్వే నిర్వహించి అట్టి భూములను దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించాలని ఆదేశాలు జారీచేశారు. ఆ ఆదేశాలతో రెండు శాఖల అదికారులు గతంలో సర్వే నిర్వహించడానికి దబ్బనూతులకొత్తూరు గ్రామం వెళ్ళగా అక్కడ ఉన్న గ్రామస్తులు సర్వే నిర్వహించకుండా అడ్డుకున్నారు. దీంతో సంబంధిత అధికారులు వెనుతిరిగారు. పంటమధ్యలో సర్వే నిర్వహించడం కుదరదని, పంటలు పూర్తి అయిన తరువాత మరొకసారి సర్వే నిర్వహించాలని అధికారులు తాత్కాలికంగా సర్వే చేయడం నిలిపివేశారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం దేవాలయానికి నూతన కార్యనిర్వహణాదికారిగా గుజ్జ సుదర్శన్ బాధ్యతలను స్వీకరించారు. ఆయన బాధ్యతలను స్వీకరించిన రోజున ఆగష్టు 30వ తేదీన దుమ్ముగూడెం మండల తహసిల్దార్‌కు అన్యాక్రాంతమైన దబ్బనూతుల కొత్తూరులో ఉన్న ఆత్మారాముని భూములపై సర్వే నిర్వహించి అప్పగించాలని ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఇంతవరకు ఆ సమస్యను దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు పరిష్కరించలేదు.

### -దేవాలయ ఆదాయానికి గండి

దబ్బనూతుల కొత్తూరు గ్రామంలో శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయానికి చెందిన సుమారు 49 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవ్వడంతో దేవాలయ ఆదాయానికి బారీగా గండి పడింది. ప్రస్తుతం దేవాలయానికి సంబంధించిన నడికుడి, చిన్ననల్లబెల్లి గ్రామంలో ఉన్న భూములకు మాత్రమే కౌలు వస్తుంది. దబ్బనూతుల కొత్తూరు గ్రామానికి చెందిన భూములకు కూడా కౌలు రూపంలో దేవాలయానికి ఆదాయం వస్తే దేవాలయం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఏది ఏమైనా ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవాలయానికి చెందిన అన్యాక్రాంతమైన భూములను రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించి అట్టి భూములు దేవాలయానికి దక్కేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుకుంటున్నారు.

# గొర్రెలు వద్దు.. పాడి గేదెలు ఇప్పించాలి

**-ప్రభుత్వ నిబంధనలను సడలించండి**

**-సంఘాలకు మాంసం మార్కెట్‌లు**

**-గొర్రెల మార్కెట్‌యార్డు అభివృద్ధి**

**-జీవాల మేతకు ఉత్తర్వులు**

**-శిఖం భూములను సంఘాలకు అప్పగించాలి**

**-మంత్రి పువ్వాడకు యాదవ సంఘం వినతి**

**రఘునాథపాలెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు పంపిణీ చేస్తున్న గొర్రెల పథకం వద్దని, ప్రత్యామ్నాయంగా పాడి గేదెలు ఇప్పించాని కోరుతూ ఆదివారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఆశ్రయించి విన్నవించారు. ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని స్వయంగా కలిసి తమ గోడును వెలిబుచ్చారు. గొర్రెలకు నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఖమ్మం నగరంలోని యాదవులకు ప్రభుత్వ నిబంధనలను సడలించి సమస్యలను పరిష్కర దిశా చొరవ తీసుకోవాలని కోరారు. మాసం మార్కెట్‌ను గొర్రెల సంఘాలకు అప్పగించి గొర్రెల మార్కెట్ యార్డు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. మూగజీవాల మేత కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 559,1016 జీవోలను తక్షణమే అమలు చేయాలని తెలిపారు. చెరువు లోతట్టు ప్రాంతాలను, శిఖం భూములను గొర్రెల సంఘాలకు అప్పగించి ప్రమాదవశాత్తు మరణించిన యాదవులకు రూ. 6 లక్షల ఎక్స్‌గ్రేషియా వర్తింపచేయాలని కోరారు. ప్రతి గొర్రెకు భీమా సదుపాయం కల్పించి గొర్రెల పెంపకందారుల సమస్యలను సానుకూలంపై స్పందించిన వీటిని తక్షణమే అమలు చేయటానికి అధికారులను ఆదేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, మొండెం శ్రీను, ప్రభాకర్, సత్తి వెంకన్న, మల్లేష్, నగేష్, కోటేష్, సైదులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటూ... అగ్రస్థానంలో నిలిపా

(మొదటి పేజీ తరువాయి..)

ప్రేమాభిమానాలతోనే ఈ స్థాయికి చేరుకున్నానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఆదివారం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. అందుబాటులో ఉంటూ అగ్రస్థానంలో నిలిపానని స్పష్టం చేశారు. 2012 నుంచి 2022 వరకు పదేండ్లుగా శాసనసభ్యుడిగా మాటల్లో కాకుండా అభివృద్ధి పనులు చేతల్లో చేసి చూపించానని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని మమత ఆసుపత్రి ఆవరణలోని తన సొంత ఇంటి నివాసాన్ని నగరంలోని విడివోస్ క్యాంపు కార్యాలయానికి మార్చుకోవటం జరిగిందని తెలిపారు. గతంలో సామాన్య ప్రజలు తనను కలవటానికి పడిన ఇబ్బందులను దృష్ట్యా అటు మమత సొంత ఇంటికి, ఇటు వీడిఓస్ క్యాంపు కార్యాలయానికి ఇబ్బందులను పరిగణించి ఏకంగా క్యాంపు కార్యాలయం, నివాసం ఒకే చోట ఉండాలని మార్పు చేసుకున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవటానికి ఏకంగా నివాసాన్ని క్యాంపు కార్యాలయంగా మారిన అనంతరం నిత్యం ప్రజలు తనకు మరింత చేరువగా దగ్గరవుతూ ఎలాంటి సున్నిత సమస్యలైనా తన దృష్టికి తీసుకువచ్చి సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ ప్రజల మీద ఉన్న కృతజ్ఞత భావమే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందన్నారు. తాను మాటల రూపంలో కాకుండా చేతల రూపంలో ప్రజల రుణం తీర్చుకోవటానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాల్లో మినహా మిగతా రోజుల్లో ఖమ్మం నియోజకవర్గంలోని ప్రజలతో మమేకమై రాత్రింబగళ్ళు కష్టపడుతున్న ప్రజల ఆదరాభిమానాలే తనకు మరింత బలాన్ని చేకూర్చిందన్నారు.ఈ సందర్భంగా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పూజారుల సమక్షంలో మంత్రిని సన్మానించిన అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.

# ముంచుకొస్తున్న ముహూర్తం

**-యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి**

**-భవన నిర్మాణ పనుల్ని సాగదీయవద్దు**

**-పరిపాలన సౌలభ్యం కోసమే కలెక్టరేట్**

**-నూతన కలెక్టరేట్ పనుల ఆకస్మిక తనిఖీ**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**రఘునాథపాలెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించ తలపెట్టిన నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఖమ్మం నియోజకవర్గంలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆదివారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని ముహుర్తం ముంచుకు వస్తుందని, పనులను వేగవంతం చేయాలని కోరారు. నవంబర్ నెలలో ఈ భవనాన్ని ప్రజలకు అంకితం చేయనున్న దృష్ట్యా పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం నాణ్యమైన సత్వర సేవలు ఒకే దగ్గర అందించాలనే ఉద్ధేశ్యంతో నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులను సాగదీయవద్దని, ఇంజనీరింగ్ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయటానికి చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ జంక్షన్ వద్ద కొనసాగుతున్న కూడలి ఆధునీకరణ నాలుగు వరుసల విస్తరణ పనులను తనికీ చేశారు. వివెంకటాయపాలెం గ్రామ చివరి వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా పనులు నిర్వహిస్తున్న రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్‌ను ఆదేశించారు. ఖమ్మం అభివృద్ధే తన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ముందు వరుసలో ఖమ్మం నియోజకవర్గం ఉండటం ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భవన నిర్మాణం లోపల జరుగుతున్న అన్ని గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం,డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్, టైల్స్ తదితర పనుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యకు అంతరాయం కలగకుండా జనరేటర్‌తో పాటు ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి,ఆర్అండ్‌బి ఎస్ఈ లక్ష్మణ్, విద్యుత్ ఎస్ఈ సురేందర్, ఏడిఏ యల్లంపల్లి రమేష్, ఏఈ జుట్టుకొండ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌లోనే గలాట

# అడ్డుకోబోయిన పోలీసు సిబ్బంది నెట్టివేత



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16*

స్నేహపూర్వక పోలీసు విధానం అంటే కష్టం వచ్చిందని పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులను అక్కున చేర్చుకోవడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో కృషిచేయాలనే విదానం పక్కదారి పట్టినట్లుగా కనిపిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లి పోలీసుస్టేషన్‌లో బార్యాభర్తలకు సంబందించిన వివాద నేపథ్యంలో మొదలైన వివాదం ఒకిరినొకరు కొట్టుకుని స్టేషన్‌లో ఉన్న సిబ్బందిని నెట్టివేసే దాకా వెళ్లినట్లు సమాచారం. కారేపల్లికి చెందిన ఒక యువతి కొత్తగూడెంకు చెందిన ఒక యువకుడితో వివాహం జరిగింది. ఈ క్రమంలో యువకుడు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని గత కొన్ని రోజులక్రితం కారేపల్లి పోలీసుస్టేషన్‌లో యువతి తరుపు వారు పిర్యాదు చేసారు. ఈ విషయమై పోలీసులు పలుమార్లు కౌన్సిలింగ్‌లు ఇవ్వడంతో పాటు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలని సూచించారు. దీంతో ఆదివారం కొత్తగూడెం నుండి యువకుడికి సంబందించిన పెద్దమనుషులు, కుటుంబసభ్యులు వారి సమస్యను పరిష్కరించేందుకు కారేపల్లికి చేరుకున్నారు. కాగా పంచాయతీ నిర్వహించే స్తలానికి చేరుకున్న క్రమంలో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. కాగా అమ్మాయి తరపు బంధువులు అబ్బాయి తరపు వారిపై దాడి చేస్తారనే భయంతో కారేపల్లి స్టేషన్‌కు వచ్చారు. దీంతో ఒకేసారి అమ్మాయి తరుపువారు పోలీస్‌స్టేషన్‌పై యువకుడిపై పిడిగుద్దులు కురిపించారు. వారిని అడ్డుకోబోయిన పోలీసు సిబ్బందిని సైతం నెట్టివేసారు. ఈ ఘటన సిసి కెమెరాల్లో సైతం రికార్డు అయినట్లుగా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఈ సంఘటనలో బాదిత యువతి సోదరి స్పృహ కోల్పోవడంతో హుటాహుటిన కారేపల్లి పిహెచ్‌సికి తీసుకెళ్లారు దీనికి సంబందించిన విషయాన్ని పోలీసు సిబ్బంది గ్రూప్-1 పరీక్షలకు బందోబస్తుకి వెళ్లిన ఎస్ఐకి తెలిపారు అయితే ఈ సంఘటనకు సంబందించి ఇరువర్గాలు పోలీసుస్టేషన్‌లో ఒకరిపై మరొకరు పిర్యాదుచేసుకున్నారు. గ్రూప్-1 పరీక్షలకు బందోబస్తుకు వెళ్లిన ఎస్ఐ వచ్చి సిసి కెమెరాలు పరిశీలిస్తే స్టేషన్‌లో జరిగిన విషయం బహిర్గతం అవుతుంది. దీనికి బాద్యులైన వారిపై పోలీసు శాఖ కఠిన చర్య తీసుకుంటే మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు బావిస్తున్నారు

# ఘనంగా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త*

మండల రైతుబంధు సమితి కన్వీనర్, కిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా ఖమ్మంలోని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు తమ అభిమానులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తన అభిమానులు పూలదండలతో శాలువాలతో ఘనంగా ఆయనను సన్మానించి తన అభిమానులు తమ ప్రియతమ నాయకుడఉ ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో చేసే ప్రతి పనిలో విజయం సాదించాలని వారు కోరారు. రానున్న రోజుల్లో రాజకీయాల్లో ఉన్న పదవులు



అధిరోహించాలని అభిమానులు కోరారు. ఈ వేడుకలలో భాగంగా ఆయన మొదట ఓ మొక్కను నాటారు. మానవాళి మనుగడకు మొక్కలు జీవనాధారం అన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. తమ అభిమానులు, టీఆర్ఎస్ నాయకులు నడుమ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో తిరుమలాయపాలెం మండల పాత్రికేయులు ఆయనను కలిసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు బేబీ స్వర్ణకుమారి, తంబూరు దయాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు రామసహాయం, నరేష్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎంపీటీసీ అంబేడ్కర్, వెంకటేశ్వర్లు, ఏనుగుల మాలతి, శ్రీధర్, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, గంటా నిర్మల, కృష్ణ, పుల్లూరి యాకయ్య, నాగరాజు, బానోత్ రమేష్, బోడపట్ల సునీత, నర్సయ్య, ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దిన్, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేసేందుకు కుట్ర

*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య వజ్రోత్సవ దేశంలో ఆదివాసీల అభివృద్ధిని విస్మరించి వారిని అడవుల నుండి గెంటివేసే కుట్రలు జరుగుతున్నాయని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ఆరోపించారు. గూడూరులో ఆదివారం నిర్వహించిన ఆదివాసి యోధుడు కొమురంభీం 82 వర్థంతి వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహానికి తుడుందెబ్బ దాని అనుబంధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను, వారి మనుగడను పరిరక్షించే చట్టాలను విస్మరించి అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు, బడా పెట్టుబడిదారి వ్యవస్థలకు దారాధత్తం చేసే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ స్వయం పాలన కొనసాగితనేనే ఆదివాసీలు లబ్ధిపొందుతారన్నారు. అందువల్ల ఏజెన్సీ ప్రాంతాలలో బూర్జువా రాజకీయాలను అంతం చేసే దిశగా కొమురంభీం స్పూర్తితో పోరాటాలు చేయాలని, ఆదిఆసీ పాలిత స్వరాజ్య స్వయం పాలన దిశగా జోడెన్‌ఘడ్ రాష్ట్ర సాధనకై ఉద్యమించాలన్నారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పకడ్బందిగా అమలు చేసే విధంగా పాలకుల మెడలు వంచాలన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని డిమాండ్ చేసారు. కొమురంభీం చరిత్రను, ఆశయాలను ప్రపంచం ఆదరించి



గుర్తింపునిచ్చిందని, ఇది ప్రపంచ ఆదివాసీలు గర్వించదగ్గ విశయమని , భీం ఆశయాలను కొనసాగించడానికి ఆదివాసీలందరు ముందు వరసలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ దాని అనుబంధ సంఘాల నాయకులు బొల్లి సారయ్య, పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, దారం స్వామి, ఈసం రమేష్, బత్తు శ్రీను, ముయ్యబోయిన వెంకన్న, పూనెం సమ్మయ్య, మోకాళ్ల వెంకన్న, శివకుమార్, భాగ్యలక్ష్మి, వజ్జయ్య, మల్లేష్, సునీల్ పాల్గొన్నారు.

## కావేరి విత్తనాలతో లాభం పొందాలి

*గంగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

కావేరి సీడ్స్ వారి కొత్త రకం మొక్కజొన్న విత్తనాల వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఒనగూరుతాయని ఆ కంపెనీ సేల్స్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఆదివారం గుగులోతు వెంకన్న అనే రైతు సాగు చేస్తున్న మక్కజొన్న చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎం మాట్లాడుతూ కావేరి మక్క విత్తనాలు యాసంగి, వానకాల పంటలకు అనుకూలమన్నారు. అన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటూ, నీటి ఎద్దడిని కూడా తట్టుకునే శక్తి ఉందన్నారు. ఇతర విత్తనాలతో పోల్చుకుంటే ఈ విత్తనాల ద్వారా ఒక ఎకరాకు 3 నుండి 5 క్వింటాళ్ల దిగుబడి అదనంగా వస్తుందన్నారు. క్షే త్ర ప్రదర్శనలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంపిణిదారుడు ప్రతాపని సంతోష్, కంపెనీ ప్రతినిధులు లెంకలపల్లి శ్రీను, చెవ్వ శివకుమార్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నల్లకుంటలో యువకుని గల్లంతు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16*



సింగరేణి మండలం గాదెపాడు గ్రామ సమీపంలోగల వైకుంఠదామం వద్ద గల నల్లకుంటలో ఆదివారం మేకల వెంకటేశ్వర్లు(20) అనే యువకుడు పడి గల్లంతు అయ్యాడు. 3 గంటలకు పైగా ఆచూకి కోసం ప్రయత్నించినా జాడ తెలియలేదు, కుంటలో నాటు పడవ ద్వారా యువకుడి ఆచూకి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. 3 గంటలకు పైగా ఆచూకి తెలియకపోవడంతో పోలీసులు గజ ఈతగాళ్లను తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## యుజీ, పీజీలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

*సత్తుపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16*

డా. బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో యుజీ మరియు పీజీ కోర్సులలో ప్రవేశానికిఈనెల 30వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సత్తుపల్లి ప్రాంతీయ అధ్యయన కేంద్ర సమన్వయ కర్త పల్లా శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, ఐటీఐ, డిప్లమోలో ఉత్తీర్ణులైనటువంటి వారు డిగ్రీలో చేరడానికి అర్హులని ఆయన అన్నారు. డిగ్రీ తృతీయ, ద్వితీయ సంవత్సరాల వారు ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఈనెల 30 చివరి తేదీ అని ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ : 7383929742 నెంబర్‌ను సంప్రదించాలని శ్రీనివాస్ కోరారు.

## చేతి పంపులకు మరమ్మత్తులు



*కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీలో సర్పంచ్ గుగులోత్ దేవి, ఉపసర్పంచ్ వింజం నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి అనురాధ ఆధ్వర్యంలో చేతిపంపులకు ఆదివారం మరమ్మత్తు పనులు చేశారు. పంచాయితీ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో పంచాయితీ పరిధిలోని చేతిపంపులకు పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులుఅందించారు. ఇంకుడు గుంతల ఆవశ్యకతను స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, గ్రామపెద్దలు గుగులోత్ భాషానాయక్, పంచాయతీ సిబ్బంది మల్లెంపాటి వెంకటేశ్వర్లు, వెంకన్న, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి





*తిరుమలాయపాలెం, అక్టోబర్ 16,, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి. మరోకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని కేశవాపురం సమీపంలో చోటు చేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాలు ప్రకారం.... పిండిప్రోలు గ్రామానికి చెందిన జాల రాము(35), ఎస్‌కె అన్వర్‌పాషా ఇద్దరు కలిసి పిండిప్రోలు గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై కేశవాపురం గ్రామానికి వెలుతున్న క్రమంలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రక్కనే ఉన్న గ్రానైట్ బండకి బలంగా డీకొనడంతో రాము, అన్వర్‌పాషాకి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా రాము మృతి చెందాడు. అన్వర్‌పాషా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్దానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయతీ కార్మికులకు ఒక నెల వేతనం బోనస్‌గా ఇవ్వాలి



**సారపాక, ప్రభాతవార్త :**
ఇటీవల సంబవించిన గోదావరి వరదల్లో కష్టపడి పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులకు ఒక నెల వేతనాన్ని బోనస్‌గా చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. భద్రాచలంలో పనిచేసిన కార్మికులకు ఒక నెల బోనస్‌ను చెల్లించిన అధికారులు సారపాకలో పనిచేసిన కార్మికులకు చెల్లించకపోవడం అన్యాయమని తెలిపారు. సారపాక కార్మికులకు కూడా ఒక నెల వేతనాన్ని బోనస్ రూపంలో వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ నాయకులు యాకూబ్ అధ్యక్షతన సారపాకలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో బ్రహ్మాచారి మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు సబ్బులు, యూనిఫాం బట్టు, గ్లౌజులు, బూట్లు, చెప్పులు అందజేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఐదు సంవత్సరాలు దాటిన గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోడి యాకూబ్, సురేష్, సతీష్, చారి, రోశమ్మ, వెంకటమ్మ, నాగమణి, బత్తుల పుష్ప, దమయంతి, నాగమణి పాల్గొన్నారు.

# నారాయణ మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
యు.టి.ఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణ మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు అన్నారు. అమరజీవి కామ్రేడ్ నాగటి నారాయణ సంస్మరణ సభ టిఎస్‌యుటిఎఫ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ ఆద్వర్యంలో భద్రాచలంలో జిల్లా అధ్యక్షులు బి.కిషోర్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బి.రాజు మాట్లాడుతూ .. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం అధ్యయనశీలులుగా లోతైన విశ్లేషణతో అనేక పోరాటాలకు నాయకత్వం వహించి ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారని, ఉపాధ్యాయుల అప్రంటీస్ విధానం రద్దు కోసం కృషి చేశారని, స్పెషల్ విద్యా వాలంటీర్లను రెగ్యులర్ చేయడంలో గిరిజన ఉపాధ్యాయులకు టైం స్కేల్, ఇంక్రిమెంట్లు ఇప్పించుటకు, అనేక పోరాటాలు నిర్వహించారని, ఉపాధ్యాయుల పిఆర్‌సీ సాధనలో జేఏసీ కో.చైర్మన్‌గా ముఖ్యభూమిక పోషించారని పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ, సీనియర్ నాయకులు పీ.లక్ష్మీనారాయణ, ఏసుపాదం, టి.వీ.చలం, ఉపాధ్యక్షులు బి.మురళీమోహన్, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు వీ.వీరస్వామి, డి.థావుర్యా, బి.రాము, రాష్ట్ర నాయకులు ఏ.వెంకటేశ్వర్ల, పిఆర్‌టీయూ నాయకులు దశంబాబు, ధనుకొండ శ్రీనివాస్, వివిధ మండలాల ప్రధాన బాధ్యులు విజయ్ శ్రీను, సంగం శ్రీను, అనసూయ, మోహన్ కుమార్, శైలజ, టి.బాలు, రాజా శ్రీనివాసరావు, రాజాబాబు, కరుణకుమార్, భాగ్యలక్ష్మి, అనసూయ, అశాలత, కే.రాణి, సునీత, విజయశ్రీ, శ్రీలక్ష్మి, ఉమాదేవీ, పీ.వీ.రమణ, మైఖేల్, తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో గృహాలు కూలిపోయిన పేద క్షత్రియులకు ఆర్థిక సహాయం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఇటీవల గోదావరి వరదల్లో గృహాలు కోల్పోయి నిరాశ్రయులైన పేద క్షత్రియ కుటుంబాలకు క్షత్రియ సేవా సమితి, వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో క్షత్రియ సేవాసమితి రాష్ట్ర కార్యదర్శి వేఘేశ్న రామకృష్ణంరాజు, వసుధ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ వేఘేశ్న శ్రీనివాసరాజు చేతులమీదుగా ఇటీవల గోదావరి వరదల్లో నిరాశ్రయులైన సున్నంబట్టి గ్రామానికి చెందిన మంతెన శ్రీనివాసరాజు, మంతెన సీతమ్మ, చర్ల మండలం గోగుబాక గ్రామానికి చెందిన దాట్ల రాఘవయ్య, కాకర్లపూడి సత్యవతి కుటుంబాలకు ఆదివారం ఒక్కొక్క కుటుంబానికి రూ.30వేల చొప్పున అందించారు. అలాగే యటపాక మండలం కాన్నాపురం మండలంలో వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన ఇల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమవ్వగా ఆ కుటుంబానికి కూడా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన క్షత్రియ కుటుంబాలకు ఆపద సమయంలో అన్ని విధాల ఆదుకుంటామని క్షత్రియ సేవా సమితి, వసుధ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగి శ్రీనివాసరాజు, రామరాజు, నీలం రాజు, సీతాపతిరాజు, పాల్గొన్నారు.

# రేపు సారపాకలో విద్యుత్ వినియోగదారుల సదస్సు



**సారపాక, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలం సారపాక విద్యుత్ ట్రాన్స్‌కో కార్యాలయ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటుచేసినట్లు సారపాక ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు మార్చడం, వోల్టేజీ ఎచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధంఇచి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు స్వీకరించబడునని అన్నారు. కావున టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించాలని ఆయన సూచించారు. ఈ సదస్సుకు టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ పీ.సత్యనారాయణ, టెక్నికల్ మెంబర్ కే.తిరుమలరావు, ఫైనాన్స్ మెంబర్ ఆర్.చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్.నరేందర్‌లు పాల్గొనన్నుట్లు తెలియజేశారు.

## నిరుపేదలకు అండగా రోటరీ క్లబ్



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
నిరుపేద ప్రజలకు సేవలందించడానికి రోటరీ క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని రోటరీ క్లబ్ గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన క్లబ్ సభ్యుల సమావేశంలో రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. రోటరీ క్లబ్ తరుపున ఇప్పటి వరకు రూ.18వేల కోట్లు విరాళాలు సేకరించామని తెలిపారు. 2026లోపు పోలియోని పూర్తిగా నిర్మూలించాలనే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. హ్యాపి స్కూల్స్ ప్రోగ్రాం ద్వారా స్కూళ్ళలో మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. అతితక్కువ ధరకే డయాలసిస్ యూనిట్లు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. రోటరీ బ్లడ్ బ్యాంకుల ద్వారా అవసరమైన వారికి రక్తాన్ని, ప్లాస్మాని ఇస్తున్నామన్నారు. ప్రాజెక్టు గ్రామవికాస్ ద్వారా ప్రతి రోటరీ క్లబ్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఇప్పటి వరకు క్లబ్ తరుపున 2వేల సైకిళ్ళు ఇచ్చామన్నారు. కేవలం రూ.6వేలకే చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు తయారు చేపించి ఇస్తున్నామని తెలిపారు.




## ఎస్సీలు,బీసీ(సీ)ల జనగణన నిర్వహించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో దళితులు (ఎస్సీలు), బీసీ(సీ)ల జనగణనను రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి లెక్కలు తేల్చాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి వెంకటరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో గుండ్ల కాంతారావు అధ్యక్షతన ఆ సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం మంచిదేనని, కానీ అట్టి పథకం నిజమైన దళితులకు అందేలా చర్యలు చేపట్టాలని, కొంతమంది బీసీ(సీ)లుగా ఉన్నవారు దళిత బంధు పథకం మాకు వర్తింపజేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రభుత్వం నిజాయితీగా జనగణనను చేపట్టినట్లు అయితే దళితులు ఎందరో, బీసీ(సీ)లు ఎందరో తేలుతుందని ఆయన అన్నారు. నిజమైన దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భిక్షం, వెంకయ్య, మల్లయ్య, ఆనంద్, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్‌ను కలిసిన రోశిరెడ్డి



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డిని ఆదివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ సభ్యులు యడమకంటి రోశిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, భద్రాచలం దేవస్థానం పట్టుబట్టలు, ప్రసాదాన్ని అందించి, శాలువాతో ఆయనను సత్కరించారు. రోశిరెడ్డి మాట్లాడుతూ . శనివారం విశాఖపట్నం విమానాశ్రయం ఆవరణలో వై.ఎస్.ఆర్.సీ.పీ మంత్రులు రోజా, జోగి రమేష్, టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డిల కార్లపై జనసేన కార్యకర్తలు చేసిన దాడికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు. టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు నడుచుకుంటూ పవన్‌కళ్యాణ్ ఎప్పటికప్పుడు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

## మనుగోడు ప్రచారానికి తరలిన బిజేపీ శ్రేణులు



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యదర్శి మనుగుడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ తరుపున ప్రచారం చేయడానికి బీజేపీ భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు పయనమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మునుగోడులో బిజేపీ భారీ మెజార్టీలో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు వెళ్ళిన వారిలో రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్రెద్దుల ఉషాకిరణ్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, భద్రాచలం పట్టణ అధ్యక్షులు ములిశెట్టి రామోహన్‌రావు, చ్ల మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, సూరద్ సుదర్శన్, గొరుముచ్చు జయరాజ్, పుగాకు పూర్ణచందు, ఆలెం సమ్మయ్య, రాచకొండ అనిల్‌కుమార్, సున్నం గంగరాజు, వెంకట్, బజరంగ్ధళ్, మర్మం సమ్మయ్య, తెల్లం వేణు, తదితరులు ఉన్నారు.

# ఆ మురికి కూపాలు... దోమలకు స్థావరాలు



## రోగాలకు రహదారులు

**పరకాల- ప్రభాతవార్త**

వర్షపు నీరు ఒక్క చుక్క ఎక్కడా నిలువకూడు. వర్షపు నీరు నిలువకుండా డ్రేనేజిలోకి చేరేలా పనులు చేయాలి... ఇది పరకాల పురపాలక సంఘం కమీషనర్ మాట అయినప్పటికీ పరకాల పురపాలకంలో 22 కౌన్సిలన్ స్థానాలలో పలు ప్రాంతాల్లో బురద గుంటలు సాక్షాత్కరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ లేక వంపు ప్రాంతాల్లో వర్షపు బురద నీరు నిలిచిపోయి కంపు కొడుతున్నాయి. ఆ మురికి కూపాలు దోమలకు నైవేధ్య కేంద్రాలుగా మారాయి. దీంతో ఆయా ప్రాంతాల వాసులు అనేక రకాల రోగాల భారిన పడుతున్నారు. కొందరు వాంతులు విరోచనలాలతో మరికొందరు పలు రకాల జ్వరాలతో, అలాగే కాళ్ళు నొప్పులు, ఒంటి నొప్పులతో అవస్థలు పడుతు న్నామని చెబుతు న్నారు. అయినప్పటికి పురపాలకులు ఆ మురికి కూపాల్లో దోమలను నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమీషనర్ లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించినప్పటికి ఇప్పటి వరకు ఒక్క ప్రాంతంలో కూడా సమస్యలను నివారించిన దాఖలాలు లేవని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. మమతానగర్, శ్రీనివాస కాలనీ, మాదారం కాలనీ లాంటి లోతట్టు ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలలోని మురికి నీటి కూపాల నీటిని డ్రైనేజీలో ప్రవహించే అవకాశం ఉన్నప్పటికి



వర్షాకాలం పూర్తి కావస్తున్న తీసుకున్న చర్యలు శూన్యం. ఇది కమీషనర్ విధి నిర్వాహణకు సాక్షాత్కరిస్తోందని ప్రజలు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. పురపాలకులు ఒక్క రోజున్న నిజాయితీగా పని చేస్తే ప్రజల సమస్యలు కొన్ని అయినా పరిష్కారమవుతాయని పలువురు పేర్కొంటున్నారు.

# రోడ్ల అభివృద్ధి లేదంటూ తండావాసుల నిరసన



**కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

తమ తండా రోడ్ల అభివృద్ధిని పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ మండలంలోని భూక్యారాంతండా శివారులోని అవుసలితండా వాసులు తమ నిరసన తెలిపారు. అవుసలితండాలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ తండాకు చెందిన వార్డు సభ్యులు, నాయకులు బురదమయమైన రోడ్డును పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ తమ తండాలో నేటి వరకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నూతన పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా తండా అభివృద్ధిపై ధృష్టి సారించడం లేదని వాపోయారు. వీధిదీపాలు, మంచినీటి సౌకర్యాలు కూడా సరిగా లేవని ఆరోపించారు. ఇప్పటికైనా తమ గోడు పట్టించుకొని తండాను అభివృద్ధి చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వార్డు సభ్యులు తునుగోరు మంగమ్మరతన్‌సింగ్, వాంకుడోతు కృష్ణ, టిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు జాటోతు వాల్యతో పాటు వాంకుడోతు హర్యా, బాలోసింగ్, బాలు, తిరుపతి, నర్సమ్మ, జాటోతు రమేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: చల్లా





## రూ.7.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పరకాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తుందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల నియోజకవర్గంలోని దమెర మండలం పులుకుర్తి గ్రామంలో రూ.7 కోట్ల 50లక్షలతో నూతన తారు రోడ్డు, రూ. 20.00 లక్షలతో మహిళ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి బిడ్డను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ చూస్తున్నారని కానీ బిజెపి ప్రభుత్వ కుట్ర పూరితమైన రాజకీయాలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని, ఉచిత పథకాలు రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని, ముసలవ్వలకు అండగా నిలిచిన పెన్షన్‌లకు ఎందుకు రద్దు చేయాలో బిజెపి నాయకులను ప్రజలు ప్రశ్నించాలన్నారు. పులుకుర్తి గ్రామంలోనే పెన్షన్‌లకు దాదాపు 10లక్షల రూపాయల పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని, రైతాంగంకు అండగా నిలిచి రైతుకు భరోసాగా రైతుబంధు, రైతుబీమా అందిస్తున్న ఏకైక నాయకుడు కేసిఆర్ అని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు కోసం ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌లు అందచేస్తామని హామి ఇచ్చారు. మహిళల కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగాలని వారి కోసం ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. సీఎం కేసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటిఆర్ సహకారంతో పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే అభివృద్ధికి బాటలు వేస్తూనేడు రోడ్లు, మహిళ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. తారు రోడ్ల నిర్మాణంలో అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులు ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పూఇర్త చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు.

# ప్రైవేటు పనులకు పంచాయతీ ట్రాక్టర్



**కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతికి ట్రాక్టర్లను మంజూరు చేస్తే వాటిని కొన్ని చోట్ల గ్రామ అభివృద్ధికి కాకుండా సర్పంచ్‌లు తమ స్వంత పనులకు ఉపయోగించుకుంటున్నారని మండలంలోని పలు రగామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలోని చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడంతో పాటు హరితహారం, ప్రకృతి వనాల నిర్వహణ కొరకు ఈ ట్రాక్టర్లను ఉపయోగించాల్సి ఉంటుందని, ప్రభుత్వ లక్షా ్యనికి భిన్నంగా సర్పంచ్‌లు కొందరు తమ స్వంత అవసరాల కొరకు పంచాయతి ట్రాక్టర్లను యధేచ్ఛగా ఉపయోగించడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని లాలుతండాలో చోటు చేసుకున్న సంఘటనే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. అధికార పార్టీకి చెందిన ఆ గ్రామ సర్పంచ్ పంచాయతి ట్రాక్టర్‌ను తమ స్వంత పనులకు వాడుకుంటున్నాడని స్థానికులు ఆరోపించారు. పంచాయతి ట్రాక్టర్‌తో నిరంతరం ఒక వ్యక్తికి మొరం తరలిస్తున్నారని, ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను ప్రైవేటు పనులకు ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించారు. అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి భాధ్యులపై చర ్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేసారు.

# అన్నివర్గాల ప్రజలు బీజేపి వెంట



## మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండలం ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం దామెర, భీమనపల్లి, కమ్మగూడెం గ్రామాల్లో బీజేపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా వారి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి బీజేపి రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు వివేక్ వెంకటస్వామి, కరీంనగర్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తులా ఉమాదేవితో ఎన్నికల ప్రచారంలో బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పాల్గొని అన్ని వర్గాలను కలుపుకుపోతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ

# ఆవుపేడతో తయారుచేసిన ప్రమిదలు శ్రేష్టం

**నెల్లికుదురు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

దీపావళి పర్వధినాన్ని పురష్కరించుకుని కాలుష్య రహితమైన అవుపేడతో తయారు చేసిన ప్రమిదలను వాడడం ఎంతో శ్రేష్టమైనదని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో దీపావళికి దీపాలను వెలిగించుకోవడానికి గాను ఆవుపేడతో తయారుచేసిన ప్రమిదలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా గోశాల ఫెడరేషన్ తరుపున లక్షలాధి ఆవుపేడతో తయారు చేసిన ప్రమిదలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 50గోశాలల్లో వేయ్యిమంది మహిళలతో ప్రమిదలను తయారుచేపించి, పంపిణీ చేస్తున్నామన్నారు. ఆవుపేడతో తయారు చేసిన ప్రమిదల ద్వార ఏలాంటి వాతావరణ కాలుష్యం



ఉండదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరం పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే, ఈలాంటి కాలుష్య రహిత ప్రమిదలను వాడటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ప్రజాసంఘం అధ్యక్షులు కిషన్‌ఫవార్, భారత్ మంజుదర్ లేబర్ యూనియన్ నాయకులు, వైస్ ప్రసిడెంట్ డాక్టర్ కె రంగారావు, కేతీశ్వర్ సీ ్వట్స్ హౌజ్ యజమాని ప్రోహిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సింహులపేటలో.....

**నర్సింహులపేట :** మండలంలోని జయపురం గ్రామ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 10మంది పేద రైతులకు 20లేగ దూడెలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివపార్వతి గోశాల అధ ్యక్షులు సుధాకర్, డాక్టర్ రంగారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీహెచ్ఎస్‌ను సన్మానించిన గిరిజన ఉద్యోగులు

కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



జిల్లాఆస్పత్రుల సమన్వయ కర్తగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గుగులోత్ రవిబాబు నాయక్‌ను గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హాతీరాం నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయనను కలిసి శాలువ కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాంజీ నాయక్, భూక్యా స్వాతి, నాగేందర్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష

సుజాతనగర్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష మండలంలోని వేపలగడ్డ అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో గ్రూప్1 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం 696 మంది అభ్యర్థులకు గాను 524 మంది అభ్యర్థులు హాజరవగా 172 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 8.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ వినత్, ఇల్లెందు డీఎస్పీ ఎస్‌వీ రమణమూర్తితో కలిసి పరిశీలించారు. పరీక్ష సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఐ రమాకాంత్, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రం సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష హాజరయ్యే అభ్యర్థుకు ఇబ్బందులు తలెత్తకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో లైజనింగ్ ఆఫీసర్ తహసీల్దార్ సునీల్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ నరసింహారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సీతారాంప్రసాద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గార్ల, అక్టోబర్16 ప్రభాతవార్త:

ఇటీవల మండల కేంద్రంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన వేముల సంపత్ కుటుంబాన్ని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి,లతో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన సంపత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక సహాయం అందించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని మనోధైర్యం అందించారు. ఈకార్య కమంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, టిఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు షేక్. యాకూబ్‌పాష, వీరేందర్, చాంద్‌మల్, పాల్యి కిషన్, మీరాపఠాన్, మల్లిబాబు, శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఎల్ఓసిని అందజేసిన ఎంపిపి మలహర్‌రావు

మల్హర్‌రావు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన నక్క శంకర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న ఏపిసిసి మంజూరైన ఎల్ఓసిని ఆదివారం ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో అడ్వాలపల్లి సర్పంచ్ రాజ్ నాయక్, బూత్ కమిటీ అధ్యక్షుడు రాజమొగిలి, వెంకటస్వామి, నర్సింగరావు, రాజు, నక్క మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాగా స్కూల్‌లో ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2022

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



స్థానిక మేదరబస్తీలోని శ్రీరాగా హైస్కూల్‌లో ప్రాజెక్ట్ ఎక్స్ పో 2022ను ఘనంగా నిర్వహించారు. దసరా సెలవుల్లో విద్యార్థులకు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్‌పై అవగాహన కల్పించి ప్రాజెక్ట్స్‌ను స్కూల్ రీ ఓపెనింగ్ రోజు స్కూల్‌లో సబ్మిట్ చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్స్ అన్నింటినీ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ కవితలు పాల్గొని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. వర్కింగ్ మోడల్, నాన్ వర్కింగ్ మోడల్, డాబాలపై వరి పంటల సాగు, మెడిసినల్ ప్లాంట్స్, చిరుధాన్యాలు ప్రాధాన్యత, అగ్ని పర్వతాలు ఎలా వస్తాయి.. హైడ్రాలిక్ లిఫ్ట్ పనిచేసే విధానం, థర్మల్ పవర్ ప్లాంట్ తదితర ప్రదర్శనలు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

## కరోనా ఇన్సెంటీవ్ అందజేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఆశ వర్కర్లకు కరోనా ఇన్సెంటీవ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ద్వితీయ మహాసభ విజయ, రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించగా సిఐటియు నాయకులు చెన్నూరి రమేష్, మెట్టుకొండ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ జిల్లాలోని 14 పిహెచ్‌సిలలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు కరోనా సమయంలో పని చేసిన 19 మాసాల్లో కేవలం 3 మాసాలకు గాను 3000 ఇన్సెంటివ్ మాత్రమే చెల్లించి నేటి వరకు 16 నెలల ఇన్సెంటివ్‌ను అందజేయలేదన్నారు. ఇంటింటికి వెళ్లి కరోనా సమయంలో కష్టపడి పనిచేసిన ఆశా వర్కర్లకు ఇప్పటి వరకు చెల్లించకపోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కనీస వేతనం రూ. 21 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశా వర్కర్లకు రెస్టు రూంలను కేటాయించాలని, అధికారుల వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గల 430 మంది ఆశా వర్కర్ల సమస్యల సాధనకు సీఐటియు నిరంతరం పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని సాయిలు ప్రకటించారు. వారి డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, రమ, విజయ, మమత, ఎండి సఫియా పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో పోటీలు

కోల్‌బెల్ట్, అక్టోబర్ 16, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో డిపార్ట్‌మెంటల్ బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. క్రీడల గౌరవ కార్యదర్శి గుండు రాజు ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని రీజినల్ స్థాయి పోటీలకు పంపించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ పోటీలలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ వర్మ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్, కెప్టెన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.




## అనాథ శరణాలయంలో అన్నదానం

కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



సమాచార హక్కు రక్షణ చట్ట సంస్థ ఆవిర్భవించినాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఐదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం స్నేహలత సంధ్యాలత అనాథ శరణాలయంలో మొదట పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా వారికి పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించారు. సమాచార హక్కు రక్షణ చట్ట జిల్లా అధ్యక్షుడు గుండవనేని సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు కొమరయ్య, టీవీపీఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్‌కుమార్, గాజుల శ్రీనివాస్, పూనెం పద్మ, మాగం రమేష్, యాదగిరి, సృజన, లక్ష్మీనారాయణ, ఆనంద్, శాంతి, సుమలత పాల్గొన్నారు.

## ఓటుహక్కు లేనివారికి నియోజకవర్గం పీసీసీగా బాధ్యతలు ఇవ్వడంపై ఆగ్రహం

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



ఓటు హక్కు కూడా లేని వారికి / వార్డుకి సరిపోని వారికి కొత్తగూడెం నియోజకవర్గం పీసీసీగా బాధ్యతలు ఇవ్వడంపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి మల్లికార్జున్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం వీరిని పీసీసీ సభ్యులుగా తొలగించాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ... బ్లాక్‌కి సంబంధం లేని, ఓటరు లిస్టులో లేని అభ్యర్థులను పీసీసీ సభ్యులుగా నియమించడం విచారకరం, పాల్వంచ, కొత్తగూడెంలో బీఆర్‌వోలు, డీఆర్‌వోలు సమక్షంలో జరిగిన ఎన్నికల ప్రక్రియన అపహాస్యం చేస్తూ నియోజక వర్గానికి సంబంధం లేని వ్యక్తులను, కాంగ్రెస్ సభ్యులు, ఎన్‌రోలర్స్ నిర్ణయానికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా కొత్తగూడెం నియోజకవర్గంలో నియమించడం పూర్తిగా కాంగ్రెస్ ఎనిక్నకల నియమావళి విరుద్ధం అని, వెంటనే వీరిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వర్‌రావు, జెరినా, కొప్పుల రమేష్, అరికెల కరుణాకర్, వాలి, కాలం నాగభూషనం, పంచాల నాగభూషనం, జక్కుల శ్రీనివాస్, మట్టపర్తి వెంకటేశ్వర్లు, గడ్డిగుట్ట నరేష్, శనగ లక్ష్మణ్, భూక్యా శ్రీనివాస్, ఫైజుద్దీన్, రామ్మూర్తి, సునీల్ పాల్గొన్నారు.

## ఈనెల 18న కొమురంభీం వర్ధంతి

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఆదివాసుల హక్కుల కోసం, ఆస్తిత్వం కోసం పోరాడిన మహనీయుడు కొమురం భీం 82వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 18న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించటం జరుగు తుందని కౌన్సిలర్, తుడుందెబ్బ జిల్లా నాయకుడు బద్ది సమ్మయ్య వెల్లడించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించే వర్ధంతికి జిల్లాలోని ఆదివాసీలు, కులసంఘాలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.




## గ్రూప్1 పరీక్ష అభ్యర్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే

పాల్వంచ, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని అనుబోస్ కాలేజీ పరీక్ష కేంద్రంలో గ్రూప్1 పరీక్ష రాసి వస్తున్న అభ్యర్థులను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కలుసుకొని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాజుగౌడ్, బొందిలి రాంబాబు, కందుకూరి రాము, గంగుల త్రిదేవ్‌లు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**-క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వీరయ్య**

మల్హార్‌రావు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృత పరుచాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్యాల వీరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ వద్ద నిర్వహించిన రికాన్, వైష్ణవి సేవా పురస్కరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా రీజియన్ ఛైరఫర్సన్ దారం రమానగేష్ కుమార్ ఆధ్వర్యంలోని ఏడు వాసవి క్లబ్ ఉత్తమ సేవలు అందించినందుకుగాను బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కొండ చంద్రశేఖర్, కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఉపసర్పంచ్ మమత, వివిధ మండలాలకు చెందిన వాసవి క్లబ్ సభ్యులు అనంతుల రమేష్ బాబు, పవిత్రం శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, కుక్కడపు వెంకటేశ్వర్లు, అశోక్, రాజేందర్, శ్రీనివాస్, సదాశివ్, ఒల్లాల రమేష్, నాగరాజు, రేపాల హరీష్, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

## డాక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రముఖ వైద్యురాలు డా.ఉషారాణి మృతిచెందడంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు తదితర నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డాక్టర్ ఉషారాణి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ సాంబయ్య, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నాడెం నగేష్ తదితరులు ఉన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతికి కొత్వాల సంతాపం

పాల్వంచ, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్‌లో మున్సిపల్ పారిశుధ్య ఆటో డ్రైవర్ యమ్మన మల్లికార్జున్ మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు లక్ష్మీనర్సమ్మ (102) ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పులి సత్యనారాయణ, బొందిల రాంబాబు, యమ్మన రమణ, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రామకృష్ణలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పరిసర గ్రామాల నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందించారు. దమ్మపేట తహసీల్దార్ స్వామి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు.

## జగన్మాత దీవెనలతో అంతా శుభమే

**: ఎమ్మెల్యే**

పాల్వంచ, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:



జగన్మాత దీవెనలతో సకల కోటికి అంతా శుభమే జరుగుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు జగదాంబ తుల్జా భవాని అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానంలో పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అమ్మవారిని నిత్యం కొలిస్తే అంతా సస్యశ్యామలం అవుతుందన్నారు. పేదలకు అన్నదానం చేస్తే భగవంతుని సత్కారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త తేజావత్ రాములు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మంతపురి రాజుగౌడ్, శంకర్ సాధు, సురేష్, కందుకూరి రాము, బొందిల రాంబాబు, గంగుల త్రిదేవ్, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

## నేడు పోడు భూముల రౌండ్‌టేబుల్ సమావేశం

**-నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచంద్రం**

**-పోడు భూముల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమావేశమని వెల్లడి**

కాటారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

నేడు కాటారం మండలకేంద్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11మండలాల ఆదివాసీ నాయకపోడ్ కోయలకు చెందిన పోడు భూముల సమస్యల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని నాయకపోడ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆదేశాలు బేఖాతరు

**- యధేచ్ఛగా అక్రమంగా నిర్మాణం**

**- నోటీసులు ఇచ్చినప్పటికీ ఆగని నిర్మాణం**

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:

'ఏదైనా ఇంటి నిర్మాణం కానీ... ప్రహరీగోడ... లేదాఏదైనా షాపు నిర్మాణం చేది చేపట్టాలన్నా అధికారుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలి... అధికారుల అనుమతులు తీసుకుంటే వారు పన్ను కట్టించుకుంటారు... అలా అధికారులకు తెలియకుండా... అసలు వారికి చెప్పకుండానే నిర్మాణాలు జరుపుకుంటే పన్ను చెల్లించే డబ్బులు మనకు మిగులుతాయి... అసలు అధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇస్తారో లేదో... వాళ్లకు చెప్పడం ఏంటిలే రాత్రికి రాత్రి నిర్మాణాలు చేస్తే ఎవరు చూడవచ్చారులే... ఆ.. అయినా ఎవరైనా వచ్చి అడ్డుపడితే వాళ్ల మొహానా ఎంతోకొంత పడేస్తే వాళ్లే నోరు మూసుకొని పడుంటారు లే...' అనుకుంటున్నారో ఏమో కానీ... లక్ష్మీదేవిపల్లి మండలంలో భవన నిర్మాణాలు చేసే వారు అధికారుల నోటీసులను బేఖాతరు చేస్తున్నారనే చెప్పాలి. అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా యధేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు.

**- ఫోర్జరీ డాక్యుమెంట్లతో స్థలం విక్రయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

ఫోర్జరీ డాక్యుమెంట్లతో స్థలం విక్రయం... ఈ అంశాన్ని ఏడాది కిందట ఫిర్యాదు చేసినప్పటికీ లక్ష్మీదేవిపల్లి పంచాయతీ కార్యదర్శి



పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం... వాల్టా చట్టం ఉల్లంఘన.. చర్యలు తీసుకోవాలంటూ మేకల నరసింగరావు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలుఇలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో పంచాయతీ కార్యదర్శి నివాసం ఉండే ఇంటికి అతి చేరువలో రోడ్ నంబర్ 9లో తన తండ్రి మేకల మల్లయ్య కొన్ని సంవత్సరాల కిందట ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశారు. అయినప్పటికీ ఆగష్టు నెల 15వ తేదీన సతీష్‌కుమార్ జేసీబీలు, ట్రాక్టర్లు తీసుకొచ్చి స్థలంలో ఉన్న గదిని (పాత ఇంటి నంబర్ 4-131ను) కూల్చివేసి స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశాడు. ఈ వ్యవహారం మొత్తం పంచాయతీ కార్యదర్శి కనుసన్నల్లోనే జరుగుతుంది. నేను వెంటనే పంచాయతీ కార్యదర్శికి మౌఖికంగా ఫిర్యాదు చేశాను. అయినప్పటికీ పట్టించుకోలేదు. తిరిగి ఆగస్టు నెల 18న అర్ధరాత్రి నుంచి బోర్‌వెల్ వేసేందుకు బోర్‌వెల్ మిషన్‌ను తీసుకొచ్చి బోర్‌వేసే ప్రయత్నం చేయగా నేను 100కు ఫక్షన్ చేశాను. పోలీసులు వచ్చి బోర్‌వెల్ వాహనాన్ని అక్కడి నుంచి వెనక్కి పంపించారు. ఈ విషయాన్ని నేను వెంటనే పూర్తి ఆధారాలతో సహా వాల్టా మండల కమిటీ చైర్మన్, తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశాను.

**- అనుమతులు లేని భవనాలకు నోటీసులు**

మండలంలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్న శ్రీనగర్‌కు చెందిన ఆశారాణి భవనం నిర్మిస్తున్నారని, భవననిర్మాణాన్ని నిలిపివేస్తూ పంచాయతీ కార్యదర్శి సాంబయ్య గురువారం నోటీసు జారీ చేశారు. ఫోర్జరీ సంతకాలతో ఈ స్థలాన్ని తన సోదరుడు వేరే వారికి అమ్మారని మేకల నరసింగరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవన నిర్మాణం నిలిపివేయాలని , లేని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ చట్టం 2018 ప్రకారం అనుమతి లేని నిర్మాణాలు చట్ట విరుద్ధమని కార్యదర్శి నోటీసులో పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష

### - పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ





**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:** జిల్లాలోని 23 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**





భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## దళిత బంధు యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు దళిత బంధు పథకం భద్రాచల పట్టణంకు సంబంధించి ఎంపికైన 22 మంది లబ్ధిదారులకు వారు ఎంచుకున్నటువంటి యూనిట్స్ ను ఎసెట్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. దళిత బంధు యూనిట్స్ మినిట్ సూపర్ మార్కెట్, ప్రొఫెషనల్ సౌండ్ సిస్టం, డిజె సిస్టంను పొదెం వీరయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళితుల బంధు యూనిట్లు మంజూరైన ప్రతి ఒక్క వ్యక్తి దళిత బంధు యూనిట్లను ఉపయోగించుకొని అభివృద్ధి చెంది రాబోవు తరాల తలరాతను మార్చుకోవాలని, కుటుంబ స్థితిగతులను మార్చుకొని తమ సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, బలుసు సతీష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సుధీర్, తరుణ్ మిత్ర, సరేళ్ళ వెంకటేష్, నిట్ట రాజు, రాగం సుధాకర్, మనీ, దళిత బంధు లబ్ధిదారులు లక్కవల్లి కరుణ, పాముల రాంబాబు, కొప్పుల సాయి, రాసమల్ల రాము, తుమ్మల రాణజ, కొత్త జయంత్, పులిదిండి సాగర్, కారుమంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, అక్టోబర్ 16 -ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సకాలంలో హాజరుకావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని సూచించారు.

# పల్లెలకు అందం ప్రకృతి వనాలు



### మణుగూరులో పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:** ప్రతి పల్లెకు పట్టణానికి అందం ప్రకృతి వనాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె, పట్టణ ప్రకృతి వనాలతో పచ్చదనం, పరిశుభ్రత పెరిగిందన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తద్వారా అహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రకృతి వనాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, అన్ని గ్రామాల్లో ప్రగతి వనాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆయా గ్రామాల్లోని ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వేముల లక్ష్మయ్య, హర్షవర్ధన్, యూసఫ్ షరీఫ్, రమణ, ఎడ్ల శ్రీను, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టులకు చేయూత

### -హైదరాబాద్‌కు దీటుగా వైద్య సేవలు
### -తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం
### -భవిష్యత్‌లో గుండె వ్యాధుల పరీక్షలు
### -ముగిసిన మూడు రోజుల శిబిరం

**వైద్యవిభాగం ఖమ్మం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టు కుటుంబాలకు వైద్య సదుపాయాలకు చేయూత అందిస్తామని ప్రముఖ వైద్యులు,ప్రసూన కార్డియాక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బాల భాస్కర్‌రెడ్డి, జంజిరాల శశిధర్,కంభం కిషోర్‌కుమార్‌రెడ్డి,గోంగూర వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఖమ్మం నగరంలోని ప్రసూన ఆసుపత్రిలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉచిత మోగా గుండె వైద్య శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైద్యుల చేతుల్లోనే రోగుల హృదయం పదిలంగా ఉండే విధంగా నిర్వహించిన ఈ శిబిరాల్లో 250 మందికి గుండె సంబంధిత పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి గుండె సంబంధిత సమస్యలను వైద్యులు పలు సూచనలు, సలహాల మేరకు రోగులు సహకరించారని వివరించారు. హైదరాబాద్‌కు దీటుగా మహానగరాలను తలతన్నేలా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. భవిష్యత్‌లో కూడా గుండె వ్యాధుల పరీక్షలు ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందిస్తారని చెప్పారు. ఖమ్మం నగరంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజాధరణ, స్పందన బాగుందని, రాబోవు రోజుల్లో కూడా సొంత లాభాపేక్ష ఆశించకుండా తక్కువ ఖర్చుతోనే వైద్యాన్ని అందించాలని నిర్ణయించామన్నారు. ఈ శిబిరంలో బిపి, షుగర్,క్రియాటినైన్, 2డిఎకో, లిపిడ్ ప్రొఫైల్, ఈసిజి పరీక్షలను నిర్వహించి వైద్య సేవలను రోగులకు అందించారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గుండె సంబంధిత వ్యాధి రోగులు సద్వినియోగం చేసుకున్నందుకు పిఆర్ఓ పెరుమాళ్ళ శరత్‌చంద్ కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ ఉషు చాంపియన్ పోటీలలో సత్యజిత్‌కు రెండు సిల్వర్ మెడల్స్






**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 16:** అక్టోబర్ 14 నుండి 16వరకు యూరప్‌లోని లాట్వియాలో జరిగిన అంతర్జాతీయ ఉషు చాంపియన్ పోటీలలో ఖమ్మంకు చెందిన సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ ఉషు క్రీడాకారుడు సత్యజిత్ పాల్గొని తన సత్తాను చాటి రెండు సిల్వర్ మెడల్స్‌ను సాధించాడు. చిన్ననాటి నుండి మార్షల్ ఆర్ట్స్ మీద ఉన్న మక్కువతో ఎంతో కష్టపడి జాతీయ స్థాయిలో రాణిస్తూ పలు రకాల మెడల్స్ సాధించడం జరిగింది. అహర్నిశలు చదువు, క్రీడలలో పట్టుదలగా సాధన చేసి అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవకాశం దక్కింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మొదటి ప్రయత్నంలోనే అంతర్జాతీయ స్థాయిలో రెండు సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది. తైజీ క్వాన్‌లో సిల్వర్ మెడల్, తైజీ జియాన్‌లో (స్వార్డ్) సిల్వర్ మెడల్‌ను గెలుపొందాడు. సత్యజిత్ అంతర్జాతీయ వేదికల ద్వారా ఇంకా మరెన్నో మెడల్స్ ఖమ్మం జిల్లాకు సాధించాలని సీనియర్ ఉషు గురువు పరిపూర్ణచారి ఆశా భావం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.సిల్వర్ మెడల్స్ సాధించిన సత్యజిత్‌ను క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి, స్టేడియం కోచెస్, ఉషు అధ్యక్షులు నాగేంద్ర త్రివేది, హార్వెస్ట్ విద్యా సంస్థల అధినేత రవి మారత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి,క్రీడాకారులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు

### -రూ. 90 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రైన్‌లు

**కార్పొరేషన్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** ఖమ్మం నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 26వ డివిజన్ రామకృష్ణనగర్‌లో రూ. 45 లక్షలు 33వ డివిజన్ పంపింగ్‌వెల్ నందు రూ.45 లక్షలు మొత్తం రూ.90 లక్షలతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పునుకొల్లు రాంబ్రహ్మం, కార్పొరేటర్లు తోట ఉమారాణి, వీరభద్రం, దాదె అమృతమ్మ, ఎస్‌కె మక్బూల్, మదారి ప్రసాద్, ఇఇ కృష్ణలాల్, నాయకులు మందడపు మనోహర్‌రావు, పాకాలపాటి శేషగిరి, ఆళ్ళ అంజిరెడ్డి, పరమేష్, మున్న, బాబా, శ్రీను, ఆసిఫ్, సల్మా, హరి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.









# రాష్ట్రంలో ఖమ్మం నియోజకవర్గానికి అగ్రస్థానం

### -పేదింటి ఆడబిడ్డకు భరోసా కల్పిస్తున్నాం
### -వ్యాధుల భారిన పడిన వారికి సహాయం
### -వైద్య ఖర్చులకు మాత్రమే వినియోగించాలి
### -రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**రఘునాథపాలెం, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏనిమిది ఏండ్లలో పేదింటి ఆడబిడ్డలకు భరోసా కల్పిస్తూ రాష్ట్రంలోనే ఖమ్మం నియోజకవర్గానికి అగ్రస్థానంలో నిధులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కావడం పేద ప్రజల అదృష్టమని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రఘునాథపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు 37.43 చెక్కుల ద్వారా 15.85 కోట్లను అందజేశామని వివరించారు. సిఎం కేసీఆర్ రిలీఫ్ కింద చెక్కులను ఆయా లబ్దిదారులు పొందిన వాటిని కేవలం వైద్య ఖర్చులకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. వివిధ వ్యాధుల భారిన పడి అనారోగ్యంలో అత్యవసర చికిత్స కోసం చేతిలో చిల్లిగవ్వ లేని పేదలకు సీఎం సహాయ నిధి పథకం వరంలాంటిదని పేర్కొన్నారు. పేదరికంతో బాధపడుతూ ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలను నియోజకవర్గంలో గుర్తించి తన సిఫార్సు మేరకు సిఎం కేసీఆర్ అడిగినదే తడవుగా కుటుంబాలకు మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఏ ఒక్క పేద కుటుంబం కూడా చికిత్సల అనంతరం ఆర్థికంగా చితికిపోకుండా ఈ చెక్కులు స్వాతన కలిగిస్తుందన్నారు. ఖమ్మంలో పేదలకు కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం అందిస్తున్నామని గర్వంగా చెప్పుకుంటున్నా మన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాత్రమే ఇంత పెద్ద ఎత్తున నిధులు వరదల్లా విడుదల కావటం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పథకాలను ప్రజలు చూడలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కోయచలక సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్, ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణ, ఖమ్మం మార్కెట్ చైర్మన్ దౌలే లక్ష్మి ప్రసన్న, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, నాయకులు తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత హస్తకళా మేళాను ప్రారంభించిన మేయర్

**కార్పొరేషన్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దోరేపల్లి ఫంక్షన్‌హాల్‌లో శ్రీ కళాభారతి చేనేత హస్తకళా మేళా, అఖిల భారత హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత కార్మికులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి వారికి అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి, గద్వాల, సిద్ధిపేట, వరంగల్, వెంకటగిరి, కంచి, ధర్మవరం, చేనేత కాటన్, పట్టు వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్, హైదరాబాద్ మంచి ముత్యాలు, మైసూర్ రోజ్‌వుడ్, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలు, నిర్మల్ టాయ్స్, బంజారా ఎంబ్రాయిడరీ, బెంగాల్ జ్యూట్ బ్యాగ్స్, సుమారు 200పైగా హస్తకళ చేనేత వస్త్రాలు ప్రత్యేకంగా మహిళలకు ఈ ప్రదర్శనలో ఈ నెల 16నుండి 30 వరకు దొరుకుతాయని చేనేత కార్మికులను మన అందరం ఆదరించి ముందుకు తీసుకుపోవాలని, చేనేత కళాకారులను కళా నైపుణ్యాన్ని సృజనాత్మకతను మనందరం ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శీలం వీరభద్రం, కళాభారతి ప్రసాదరావు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### -మార్కెట్ తొలగింపుపై సమయం అడిగితే కేసులు పెడతారా
### -జిల్లా కాంగ్రెస్ నాయకులు పువ్వాడ దుర్గాప్రసాద్, జావేద్

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:** వైరారోడ్‌లోని మార్కెట్ భవన సముదాయాలను తొలగించడంపై కొంత సమయం అడిగిన నేరానికి కాంగ్రెస్ నాయకుడు చోటేబాబాపై అక్రమ కేసులు బనాయించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జావేద్, టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం ఆరోపించారు. గత అనేక సంవత్సరాలుగా పేద ముస్లింలు ఇతర బలహీన వర్గాలకు చెందినవారు ఆ మార్కెట్ కాంప్లెక్స్‌లో వివిధ చిరు వ్యాపారులు చిరు వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారని వారు పేర్కొన్నారు. మార్కెట్ స్థలానికి సంబంధించి ఇది వరకు న్యాయస్థానాల్లో కేసు పెండింగ్‌లో ఉందని వారు పేర్కొన్నారు. అయినప్పటికి బాధితుల మొర ఆలకించకుండా నిర్లక్ష్యంగా జెసిబిలు పెట్టి కూల్చివేశారన్నారు. మరి కొంతకాలం అక్కడ వ్యాపారాలు చేసుకునే వారికి సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు చోటేబాబా నాయకత్వంలో కోరగా అందుకు వారిపై అక్రమ కేసులు బనాయించారని జావేద్, చోటాబాబా ఆరోపించారు. తక్షణమే బేషరతుగా ఆయా కేసులను ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# దళితబంధు జర్నలిస్టులకు వర్తింపజేయాలి



### -ప్రభుత్వ సహకారంతోనే జర్నలిస్టుల అభివృద్ధి
### -టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

**ఖమ్మం, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణలో దళితబంధు అభివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దళితబంధు పథకం తీసుకురావడం అభినందనీయమని, అదే పథకాన్ని జిల్లాలో దళిత జర్నలిస్టులకు వర్తింపజేసి వారి అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో దళిత జర్నలిస్టులకు దళితబంధు వర్తింపజేయాలని టీయూడబ్ల్యూజే యూనియన్ సమావేశమైంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా దళిత జర్నలిస్టులందరూ సమన్వయంతో గతంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసి, జర్నలిస్టులకు దళితబంధు వర్తింపజేసేలా విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. జర్నలిస్టుల న్యాయబద్ధమైన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. నూతనంగా ఏర్పాటు అయిన దళితబంధు సమన్వయ కమిటీ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోని కమిటీలు, ఆ తర్వాత జిల్లా స్థాయిలో మీటింగ్‌లు ఏర్పాటు చేసి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సహకారంతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లి దళిత జర్నలిస్టులకు దళితబంధు వర్తింపజేసేలా సమన్వయ కమిటీ కృషి చేయాలన్నారు. వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో అక్టోబర్ 19, మధిర, పాలేరు నియోజకవర్గాలలో అక్టోబర్ 21న మీటింగ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దళిత జర్నలిస్టుల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్‌గా అమరవరపు కోటేశ్వరరావు, కో కన్వీనర్‌లుగా మందటి వెంకటరమణ, గుద్దేటి రమేష్‌బాబు, సభ్యులుగా కొరకొప్పుల రాంబాబు, వేల్పుల నాగేశ్వరరావు, పప్పుల వేణుగోపాల్, గుంటేటి కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో చిర్రా రవి కొమిరె వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్‌పై నియంత్రణను విరమించుకోవాలి

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 16 :**




ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఆదివారం ఖమ్మంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగింది. సంఘం అధ్యక్షులు పరకాల లక్ష్మక్క, కార్యదర్శి వై. జానకిలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా సామాన్య మధ్య తరగతి ప్రజలు నిత్యం అన్ని విధాలుగా ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరగటం మూలంగా తీవ్ర ఇబ్బందులకు గురై పూట గడవని పరిస్థితి వచ్చిందని, జీఎస్టీ పేరుతో అధికార ధరలు పెంచుతూ ప్రజలను దోచుకుంటున్నారన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఒక మహిళగా ఉండి సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు సరిపోతా అనే పద్ధతిలో మాట్లాడటం ఎంత వరకు సమంజసం అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక రూ 1200ల వరకు పెంచి సబ్సిడీలను కూడా రద్దు చేసి అదనపు భారం మోపి సామాన్య ప్రజలతో ఆడుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు బజ్జూరి కళావతి, మందుల కవిత, యశోద, ఆలయం సుగుణ, చంద్రక్క, రేవతి, అరుణ, సంధ్య పాల్గొన్నారు.

# అన్నారంలో హెల్త్ క్యాంపు విజయవంతం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:*
మణుగూరు మెడికల్ అసోషియేషన్, డాక్టర్స్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో హెల్త్ క్యాంపు, దోమతెరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో 450 మంది డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులతోపాటు దోమతెరలు అందజేశారు. మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జయశ్రీ, డాక్టర్ కెవి.ముధుసూదన్‌రావు, డాక్టర్ శశిధర్, డాక్టర్



వీరశేఖర్, ఫిజియోథెరఫీ శ్రీనివాసరావులు హెల్త్ క్యాంపులో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా మెడికల్ అసోషియేషన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి పాల్గొని హెల్త్ క్యాంపు ప్రారంభించారు. దానధర్మ ట్రస్టు అధ్యక్షురాలు గంటా రాధ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపుకు హాజరైన ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు టెంట్లు, బల్లలు, కుర్చీల ఏర్పాటుతోపాటు వాటర్ సప్లయ్ చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మెడికల్ అసోషియేషన్ నాయకులు ముత్తంశెట్టి నాగేశ్వర్‌రావు, సంకా రాధాశ్యాం గుప్తా, సత్యనారాయణ, చెన్నకేశవులు, శ్రీనివాసచారి, సురేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలదే: రేగా కాంతారావు

### మన సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శం

*పినపాక ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారధ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అన్నారు. ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్డులో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిధిగా పినపాక ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేశారు. అందులో భాగంగా దళితులకు అందించే దళిత బంద్ పథకం దేశంలో ఎక్కడా కూడా లేనటువంటి పథకం అని దీని ద్వారా అనగారిన దళిత వర్గాలు ఆర్థిక చేయూతనివ్వడామే కాకుండా వారి భవిష్యత్ తరాలకు బాసట వేశారని, ఎంతో కాలం నుంచి ఏజెన్సీలో పోడు భూమి సాగు చేసుకుంటూ పట్టాలు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులకు సీఎం కేసీఆర్ పోడు భూమి సర్వే



నిర్వహించి అర్హులందరికీ త్వరలోనే పోడు పట్టాలు అందజేస్తారని, మరుగునపడి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుల వృత్తుల వారికి చేయూతనిస్తూ వారి వారి కుల వృత్తులకు సంబంధించిన అభివృద్ధికి కావలసిన ఆర్థిక సాయం చేయడమే కాకుండ వారికి వెన్నుదన్నుగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పారిపాలన గురించి ప్రతి కార్యకర్త ప్రజలోకి తీసుకెళ్ళాల్సి న బాధ్యత ఉందని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చి అనగారిన పేద ప్రజల అభ్యున్నతికి కేసీఆర్ నడుం బిగించారని దీనికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైన్యంల పోరాడాల్సి న అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి ప్రజలకు సేవ చేస్తే కచ్చితంగా విజయం సాదిస్తామని ఆదిశగా ప్రతి కార్యకర్త ప్రజా ప్రతినిధులు నాయకులు పనిచేయాల్సి న అవసరం ఉందని అన్నాఉ. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ రవి శేఖర్ వర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కొండరు రాము, కొండెరు నాగభూషణం, సీనియర్ నాయకులు కొలెటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, పోలిశెట్టి సత్తిబాబు, ఎంపీటీసీ సత్యం, కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విప్‌ను కలిసిన బంజార నాయకులు



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:*
ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పినపాక నియోజకవర్గం సేవాలాల్ సేవా బంజార నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతోపాటు బంజార భవన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### యూటీఎఫ్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:*
యూటీఎఫ్ జిల్లా మహాసభలను వచ్చే నెల 27న మణుగూరులో నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు అన్నారు. ఆదివారం మణుగూరు పట్టణంలో యూటీఎఫ్ మహాసభల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్, కృష్ణ, ఎస్.వెంకటేశ్వర్లు, వి.వీరస్వామి, బి.మురళి, తావుర్యా, కారం సీతారామయ్య, వెంకన్న, ఇంద్రసేనారెడ్డి, విజయభాస్కర్, రాజారాం, కిరణ్, శ్రీనివాస్, భాస్కర్, రాము, నరేందర్ పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సహాయం

*పినపాక ప్రభాతవార్త:*
మల్లారం గ్రామానికి చెందిన ఇర్ప సమ్మయ్య ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం, యువజన నాయకులు చందా వరప్రసాద్ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు ధనసరి సూర్య సహకారంతో 50 కేజీలు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, జాడి శ్రీరాములు, పాపారావు, శ్రీను, పడిగా సాయి, చంటి, రాంగోపాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




### విజయవంతమైన రక్తదాన శిబిరం




*అశ్వాపురం,అక్టోబర్16,ప్రభాతవార్త.*
గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ మరియు హన్మకొండ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గౌతమీనగర్‌లోని తరంగిణి



ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన 8వ రక్తదానశిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని రక్తదాన శిబిరానన్ని భారజల కర్మాగార జనరల్ మేనేజర్ కెవి తాలే జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. శిబిరంలో 85 యూనిట్ల రక్తాన్ని దాతలనుండి సేకరించారు. గతంలో ఏడుసార్లు నిర్వహించిన రక్తదానశిబిరాల్లో 960యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు చైతన్య, ఎం ప్రదీప్, కె సోమయ్య, ఇ ఎన్ రాజు, అళ్వార్‌స్వామి, పివిజి వర్మ, సిహెచ్ దుర్గారావు, ఎంఎస్ సుస్మిత, ఇండియన్ రెడ క్రాస్ సొసైటీ నుండి జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర సమావేశాన్ని జయప్రదంచేయండి

*అశ్వాపురం,అక్టోబర్16,ప్రభాతవార్త.*
హైదరాబాద్‌లోని హబ్సిగూడ కిన్నెర గ్రాండ్ హోటల్‌లో నేడు జరుగనున్న మాదిగ హకు ్కల దండోరా రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అధిక సంఖ్యలో నియోజకవర్గ, జిల్లా, విద్యార్థి, యువజన నాయకులు అధిసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిగ దండోరా భవిష్యత్ కార్యాచరణ, విధివిధానాలు, మునుగోడు ఉప ఎన్నిక, ఎస్సీ వర్గీకరణ, మాదిగలపై జరుగుతున్న అన్యాయాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*
చొప్పాల గ్రామానికి చెందిన తెల్లం వెంకటేశ్వర్లు ఇటీవల



అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగస్తులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకటేశ్వర్లు దశదిన ఖర్మలకు ఖర్చుల నిమిత్తం 55 వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామం అబివృద్ధి కొరుకు కృషి చేస్తామని, గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన ఆదుకుంటామని తెలిపారు. అలాగే గ్రామంలోని యువత గ్రామ అబివృద్ధికి పాటు పడాలని చెడు వ్యసనాలకు బానిస కావద్దని మంచి మార్గంలో ఉంటు తల్లి దండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌జవ్వాజి రాధ, సమ్మయ్య, ఎట్టి నర్సయ్య, తోలెం నర్సయ్య ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు..

# స్పోర్ట్స్ డ్రెస్ మెటీరియల్ పంపిణీ చేసిన జీఎం

*ఇల్లెందు, ప్రభాతవార్త :* వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లెందు ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి కేటాయించిన స్పోర్ట్స్ డ్రెస్ మెటీరియల్ ఆదివారం పంపిణీ చేశారు. ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు చేతుల మీదుగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు మెటీరియన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలలో పాల్గొని తమ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకొని బొగ్గు ఉత్పత్తిలో కూడా టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలని, కోల్ ఇండియాలో కూడా తమ ప్రతిభ కనపరిచి ఇల్లెందు ఏరియాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. 2021-22వ క్రీడా సంవత్సరంలో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ మెటీరియల్ సకాలంలో అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు వంజాల శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, ఎస్టీ లైజనింగ్ అధికారి పసుల రమేష్, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు సుందర్శనం రంగనాథం, ఏరియా క్రీడ సమన్వయకర్తలు జైనులబుద్దీన్, డిల్లీ శ్రీనివాసరావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# కొమరం భీం 82వ వర్ధంతి వేడుకలు

*గుండాల, అక్టోబరు 16 (ప్రభాతవార్త) :* మండల కేంద్రంలో కొమరం భీం 82వ వర్ధంతిని పునస్కరించుకొని ఎంపిపి ముక్తి సత్యం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు చంద్రయ్యలు ఆదివారం కొమరంభీం విగ్రహానికి పాలాభిషేకంచేసిన అనంతరం పూలమాలలువేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసీ హక్కులకోసం కొమరం భీం చేసిన పోరాటాలు చారిత్రకమైనవని అందులో 1928 నుండి 1940 వరకు రణభేరి మోగించి నైజాం ప్రభుత్వాన్ని ఎదురించిన గొప్ప పోరాటయోధుడు అని కొనియాడారు. ఆదివాసీలకు స్వయం పాలన, హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ప్రజలతో మమేకమై ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తన ఆశయసాధనే లక్ష్యంగా నేటి యువత ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎవియస్‌పి మండల అధ్యక్షులు పూనెం రమణబాబు, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గొగ్గెల రాజేశ్, కల్తి దశరథ్, పూనెం పట్వారి, అరెం సందీప్, అరెం రాజు, పూనెం కోటయ్య, నసన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# టపాసుల విక్రయాలకు స్థలం సమస్య

**-సింగరేణి పాఠశాల మైదానానికి రెవెన్యూ నో-దీపావళి సమీపిస్తున్న వేళ విక్రయదారుల్లో ఆందోళన**

**-గ్యాస్ గోదాం, పెట్రోల్‌బంక్ ఉందంటూ తరిస్కరిస్తున్నట్లు సమాచారం-గతేడాది లేని నిబంధనలు ఇప్పుడు ఎందుకంటూ ప్రశ్నలు**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* దీపావళి అంటేనే టపాసుల సందడి..ప్రతి యేటా ఇల్లెందులో టపాసుల విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. ఇల్లెందు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి ప్రజలు టపాసులను కొనుగోలు చేసుకుంటారు..ఇంత వరకు బాగానే ఉన్నా గతేడాది ముందు పట్టణంలోని మిషన్ హైస్కూల్ వద్ద గల ఖాళీ స్థలంలో టపాసు విక్రయాల దుఖానాలను ఏర్పాటు చేశారు. కానీ గత సంవత్సరం మాత్రం పాఠశాలకు సంబందించిన వారు నిరాకరించడంతో జేకే కాలనీలోని సింగరేణి క్రీడామైదానంలో టపాసులను విక్రయించుకు నేందుకు రెవెన్యూ అధికారులు స్థలాన్ని కేటాయించారు. కానీ ఈ సంవత్సరం మాత్రం సింగరేణి పాఠశాల క్రీడామైదానాన్ని సైతం కేటాయించడం కుదరదని రెవెన్యూ అధికారులు స్పష్టంగా దుఖానా దారులకు తేల్చిచెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. గతేడాదే ప్రతియేటా విక్రయాలు కొనసాగించే మిషన్ హైస్కూల్ మైదానంలో కాకుండా సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో దుఖాణాలను ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర నష్టం చవిచూశామని ఇప్పుడు ప్రజలకు తెలిసిన సింగరేణి మైదానంను సైతం కేటాయించక పోవడం మరో ప్రాంతంలో దుఖానాలను ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటామని వాపోతున్నారు. ఇదిలా ఉంటే టపాసులను విక్రయించేందుకే అనుమతులను నిరాకరిస్తున్న రెవెన్యూ అధికారులు దసరా వేడుకల సందర్భంగా భారీ స్థాయిలో బాణాసంచా పెల్చిన సందర్భంలో గ్యాస్ గోదామ్, పెట్రోల్ బంక్, పాఠశాలలు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. దీపావళి సమీపిస్తున్న తరుణంలో తాము సరుకు కొనుగోలు చేసుకుంటే ఎక్కడో ఊరుబయట స్థలాన్ని కేటాయిస్తే తమ వ్యాపారం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఇల్లెందు పట్టణంలో ఎక్కడా కూడా ఖాళీ స్థలం లేకపోవడంతో ఈ సంవత్సరం దీపావళి బాణాసంచా దుఖానాలకు ఎక్కడ స్థలాన్ని కేటాయిస్తారో వేచి చూడాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## ఇల్లెందు వార్త

### నిరుపేద కుటుంబానికి సహాయం



*ఇల్లెందు, ప్రభాతవార్త :* ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం కు చెందిన నిరుపేద కుటుంబానికి ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపి నాయక్, మాలోత్ ప్రతాప్‌సింగ్‌లు బియ్యం, చిల్లర సామాగ్రి, పాలు, బ్రెడ్, పండ్లు ఆదివారం పంపిణీ చేశారు. సత్యనారాయణపురంకు చెందిన ఎలిజిబెత్ రాణితో పాటు పక్షవాతంతో బాధపడుతున్న రాజ్‌కుమార్‌ను ఎలిజిబెత్ తనకు వస్తున్న ఆసరా పింఛన్‌తో గత పదిహేనేళ్లుగా సాకుతుంది. విషయం తెలిసి చలించిన వారు సహాయం చేసేందుకు నిర్ణయించి తమ వంతు సహాయం చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఏజీహెచ్‌ఎస్ ఓల్డ్ ఇల్లెందు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు హరిరామ్‌నాయక్, ఉపాధ్యాయురాలు కుసుమ పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఆదివారం పరిశీలించారు. పట్టణంలోని నిర్మాణంలో ఉన్న మోడల్ మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను ఆయన స్వయంగా పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలను పూర్తిస్థాయిలో నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబందిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు.

# డబుల్ బెడ్‌రూమ్ వాసుల గోడు ప్రభుత్వానికి పట్టదా ..?

**కనీస వసతులైన తాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యాలు కరువు ..!**

*ఏటూరు నాగారం, అక్టోబరన 16, ప్రభాతవార్త:* మండల కేంద్రంలోగల ఎక్కెల గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆదివారం ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి , బీజేపీ మండల అధ్యక్షులుగండేపల్లి సత్యంలు కార్యకర్తలతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ వాసుల గోడు ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. గ్రామంలో కనీస వసతులైన తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రోడ్డు వసతులు కల్పించడంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కాలనీ వాసులు తాగునీటి కోసం చెలిమలపై ఆధావడటాన్ని చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో వర్షం పడితే గోడుగులు పట్టుకొని



కూర్చుంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇక్కడ నుంచి గెలిచిన జెడ్పీటీసీ కానీ, ములుగు ఎమ్మెల్యే కానీ బాధితుల గోడు పట్టించుకోక పోవడం బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల కృష్ణ, గనరపు రమేష్, కర్ర సాంబశివ రెడ్డి,



గద్దల రఘు, నాగుల్ మీరా, గద్దల హరిబాబు, ఎలుకలపల్లి శ్రీనివాస్, ఎక్కెల బూతు అధ్యక్షులు బుర్రా జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పైపు లీకేజీలతో అవస్థలు





**ప్రభాతవార్త, వరంగల్**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 20, 21వ డివిజన్లను కలుపుతూ ఎల్బీనగర్ కూడలిలో దాదాపు నాలుగు చోట్ల మంచినీటి పైపు లీకేజీలతో చిన్నపాటి చెరువును తలపిస్తున్నాయి. ముఖ్యంగా మంచినీటి పైపుల కోసం తవ్వకాలు, ఐమాక్స్ లైట్ నిర్మాణం కోసం తవ్వినటువంటి తవ్వకాలతో కూడలిలో పలుచోట్ల మంచినీటి పైపులు లీకేజీల కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నెలలు గడిచిన స్థానిక కార్పొరేటర్లు స్పందించకపోగా, బల్దియా అధికారులు కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా వాహనదారులు పిల్లలను స్కూల్స్ తీసుకువెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అంతేకాకుండా మంచినీటి పైపుల లీకేజీలతో మురుగు కాలువ నీటితో కలవడంతో మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, అలాగే వృద్ధులు, మహిళలు పాదాచారులు, స్థానికులు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు డివిజన్ ప్రజలు స్థానిక కార్పోటర్‌కు మొరపెట్టుకోగా కూడలిలో ఇటువైపు తనదిగా అటువైపు వేరొక డివిజన్ కార్పొరేటర్‌దిగా చెబుతూ కాలయాపన చేస్తున్నారని, అలాగే స్థానికులు ఓ కార్పొరేటర్‌తో సమస్య గురించి ప్రస్తావించగా లీకేజీ పైపుల మరమత్తుల కోసం బల్దియాలో నిధుల కొరత ఉందని బల్దియా ఉన్నతాధికారి తెలిపారని ఇదే కారణంతో కాంట్రాక్టర్లు మరమ్మత్తులు చేయలేకపోతున్నారని సదరు కార్పొరేటర్ తెలపడం జరిగింది. ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్లు, బల్దియా అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంచినీటి పైపుల లీకేజీలకు శాశ్వత మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ రోడ్డును ఖబ్జా చేస్తే సహించేది లేదు

**ఖిలావరంగల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 40వ డివిజన్ పరిధిలోని ఉర్సు బైపాస్ రోడ్డు నుంచి ముకుంద లే ఔట్‌కు వెళ్ళే 60 ఫీట్లు దారిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఖబ్జా చేసి దారికి అడ్డంగా కందకం తవ్వి ప్రయాణికుల రాకపోకలను అడ్డుకుంటున్నారని ఖబ్జా అయిన ప్రదేశాన్ని ఆదివారం మహాత్మజ్యోతిరావుపూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, స్థానికులతో కలిసి సందర్శించి అనంతరం మాట్లాడుతూ 1975 మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా ఉర్సు బైపాస్ రోడ్ అవంత గ్రాండ్ హోటల్ నుంచి రంగశాయిపేట బక్కి వాడ వరకు 60 ఫీట్లు దారి ప్రస్తుతం గూగుల్‌లో కూడా కనిపిస్తుందని మంజునాథ లేఔట్ డీపీ నెం. 28/2007, ముకుంద లేఔట్ డీపీ నెం. 53/2020లలో ఈ 60 ఫీట్ల దారిని చూపెడుతూ అనుమతులు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం కొందరు రియల్టర్లు ఆ దారిని మూసి బైపాస్ రోడ్‌కు ఆనుకొని ఉన్న కొన్ని కోట్ల రూపాయల విలువ కలిగిన భూమిని ఖబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కుడా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఖబ్జాదారులు తీసిన కందకాన్ని చదును చేసి ప్రయాణికుల రాకపోకలను పునరుద్ధరించాలని కేడల ప్రసాద్ స్థానికులతో కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త సూరం నిరంజన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పాల రవికుమార్, బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు అయితం నగేష్, బీసీ నాయకులు మప్ప ప్రభాకర్, తుల్సేగారి రాజు కుమార్, బిక్షపతి గౌడ్ గట్ల శరత్ కుమార్, గుగులోతు బాలాజీ, చింతం శ్రీకాంత్, చింతం నవీన్, విజయ్, రాహుల్, వీరన్న, బాబన్న తదితరులు పాల్గొన్నారు.



# తాటికాయలలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

**ధర్మసాగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని తాటికాయల గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలు, బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజారుల వేద మంత్రాలతో గుడిలో హోమం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ కుల బాంధవులు అంత పూజ కార్యక్రమంలో పాల్గొని, మొక్కులు సమర్పించుకున్నారు. సాయంత్రం పెద్ద ఎత్తున బోనాలు చేసి పెద్దమ్మ తల్లికి సమర్పించారు.

**దాతలకు సన్మానం చేసిన ఆలయ కమిటీ**

పెద్దమ్మతల్లి గుడి ప్రథమ వార్షికోత్సవం, బోనాలు సందర్భంగా ఉదయం పూజ కార్యక్రమాల అనంతరం గుడి నిర్మాణానికి సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ కుల పెద్దలు ఘనంగా శాలువాలతో సన్మానించి, మెమోంటోలు అందజేశారు.

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కడియం**



తాటికాయల గ్రామంలో ఆదివారం జరిగిన పెద్దమ్మతల్లి బోనాల పండగకు ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాటికాయల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారికి అష్టఐశ్వర్యాలు కలగాలని పెద్దమ్మతల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికాయల సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెసరు రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ తోడేటి ప్రసాద్, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు పెసరు బొందయ్య, మత్స్యశాఖ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెసరు సదానందం, వార్డు సభ్యులు పెసరు రవీందర్ (జేసీబీ), పెసరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో జనంతో జోరుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రచారం

## గులాబీ నాయకత్వానికి జన నీరాజనం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మునుగోడులో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. చౌటుప్పల్ 19వ వార్డులో ఆయన గడప గడపకు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రతి గడపకు వెళ్లినపుడు తమకు టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మీ, ఫించన్లు ఇలా ఏదో ఒక రూపంలో లబ్ధి జరిగిందని, తాము రాష్ట్ర టీఆర్ఎస్ నుంచి జాతీయ పార్టీగా ఆవిర్భవించిన బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని వారు ఎమ్మెల్యే నరేందర్‌కు హామీ ఇస్తున్నారు. కల్యాణిలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ పండ్ , రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. దళిత బంధు పథకం లబ్దిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని, తాము టిఆర్ఎస్‌కే ఓటు వేస్తామని చెపుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చౌటుప్పల్ 14, 19 వార్డుల ఇంచార్జ్‌నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతీ గడపను తాకాయని, ప్రచారానికి వెళ్తే ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి సంతోషంగా ఉందన్నారు. ఒక 18వేల కోట్ల కాంట్రాక్టరుకు మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి జరుగుతున్న పోరాటమిదన్నారు. తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపి పంతన చేరిన రాజగోపాల్ రెడ్డికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, బీజేపికి తగిన బుద్ధి చెప్పి టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, స్థానిక ముఖ్య నాయకులు, ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి సంగం అధ్యక్షులుగా జితేందర్ రెడ్డి



**ఎల్కతుర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో రెడ్డి సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొమ్మిడి జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా సురవరం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మిల్కురి తిరుపతి రెడ్డి, కోశాధికారిగా ఏడెల్లి రమణ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా నాల్లా రాజిరెడ్డి, డైరెక్టర్‌లుగా కొమ్మిడి రాజిరెడ్డి, ఏడెల్లి రాంసుధాకర్ రెడ్డి, పెండ్యాల మహేందర్ రెడ్డి, కొమ్మిడి రమణా రెడ్డి, బొమ్మినేని కృష్ణా రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కొన్నె దేవేందర్ రెడ్డి, ముఖ్య సలహాధారుగా నల్లాల మల్లారెడ్డి, కొమ్మిడి రాజిరెడ్డి, దండ దేవేందర్ రెడ్డి, నియమితులయ్యారు .అధ్యక్షుడు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెడ్డి సంక్షేమానికి కృషి చేస్తూ కులస్థుల సహకారంతో ముందుకు వెల్తామని ఈ సందర్భంగా అన్నారు.

# ఐపీసీ చర్చ్ సంఘం అభివృద్ధికి కృషి చేయండి

**పోచమ్మమైదాన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పోచమ్మమైదానంలో ఆదివారం ఐపీసీ చర్చ్ సంఘం పెద్దలు చర్చి సమస్యలు, అభివృద్ధి విషయం గురించి 22వ డివిజన్ ఇంచార్జ్ గీతా విజయ్‌భాస్కర్ రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐపీసీ చర్చ్ సంఘ పెద్దలు పాల్గొని చర్చి అభివృద్ధి అలాగే సమస్యల పరిష్కారం కోసంఇంచార్జ్ విజయ్ భాస్కర్ రెడ్డిని సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ విషయాల గురించి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దృష్టికి తీసుకెళ్లి చర్చి సమస్యలు తీర్చడానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ చర్చి సంఘ పెద్దలు, దైవ సేవకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16**

ఏజెన్సీ ప్రాంతాలలో ప్రతి నిత్యం అందుబాటులో ఉండి వైద్యసేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు, ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అద్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ వెంకటాచారి అన్నారు. కారేపల్లిలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యవ్యవస్త పూర్తిగా రద్దుచేయాలనే విషయం సరైంది కాదన్నారు. మాజీ సిఎం స ్వర్గీయ వైఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్ఎంపి, పిఎంపిలకు పారామెడికల్ బోర్డు ద్వారా ప్రత్యేక జీవో విడుదల చేసి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. సుమారు 28వేల మందికి శిక్షణ పూర్తిచేసారన్నారు. ప్రాథమిక వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని కోరారు. తెరాస ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన విధంగా ఆర్ఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిపికెట ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు ఎం మణికుమార్, ఎన్ సుదర్శన్, జి వెంకటరామయ్య, ఎస్ రామారావు, నాగేందర్‌రావు, బ్రహ్మం, టి సురేష్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రముఖ వైద్యులు చీకటి భారవి**

**వైరా,అక్టోబర్16,ప్రభాతవార్త:**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని వరుసగా 88వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ అధిక వర్షాల వలన మురికి నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెందుతాయని, కావున డెండీ, టైఫాయిడ్, మలేరియా తదితర విష జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. షుగర్, బిపి మందులను దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరోలకు సంబంధించిన పరీక్షలను కూడా చేయించుకోవాలని అన్నారు. వర్షాలు అధికంగా కురిసి చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జట్ల రంగారావు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, మాదినేని రజిని, గుడిమెట్ల మోహన్‌రావు, కంభంపాటి సత్యనారాయణ, శీలం నారాయణరెడ్డి, అనుమోలు రామారావు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో బీఎస్పీ గెలుపునకు కామేపల్లి నేతల ప్రచారం



**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

వచ్చే నెల 3న జరగనున్న ఉప ఎన్నికలో బీఎస్పీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం కామేపల్లి మండల నేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం సెక్టార్‌లో ఇల్లందు నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు,కామేపల్లి మండల అధ్యక్షులు చిలుముల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మానుకొండ ఆనందరావులు డప్పు కొట్టుకుంటూ ఇంటింటికి, గడపగడపకు పార్టీ సిద్దాంతాలను వివరిస్తూ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆందోజు శంకరాచార్యుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.వారి ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది.అవకాశ వాద పార్టీలకు ఓటు అనే ఆయుధంతో తరమికొట్టి బీఎస్పీ అభ్యర్థిని నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు, బహుజనుల అభివృద్ధికై గెలిపించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.

## నేడు వైఎస్ఆర్ టిపీ మండల కార్యాలయం ప్రారంభం

**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ టీపీ మండల కార్యాలయాన్ని సోమవారం మధ్యాహ్నం 3గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని ఆ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బానోత్ సుజాత మంగీలాల్ ఆదివారం తెలిపారు. భారీ ర్యాలీ, ఇంటింటా, గడపగడపకు వెళ్ళి వైఎస్ఆర్ టీపీపై అవగాహన కల్పిస్తామని.ఎఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి నేతలు, వైఎస్ఆర్ టిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలి



**ములుగు టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని కోరుతూ ప్రధాన మంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మొగుళ్ల భద్రయ్య అధ్యక్షతన సీనియర్ చేనేత రాష్ట్ర నాయకులు చిందం రాజమల్లు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోటి ఉత్తరాల ఉద్యమ రూపకర్త, సామాజిక వేత్త, డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు.సెన్సెస్‌లో బీసీల కుల గణన అంశంపై సంఘటితంగా పోరాడాలని, మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రధానమంత్రికి రాసిన ఉత్తరాలను పోస్టబాక్స్ లో వేశారు.ఈ కార్యక్రమంలో కోటి ఉత్తరాల ఉద్యమ జాతీయ నాయకులు గొల్లపెల్లి విద్యాసాగర్,రాష్ట్ర నాయకులు ఆడెపు సుధాకర్, పరికిపండ్ల దామోదర్, కాశీందేవిపేట సర్పంచ్ అహ్మద్ పాషా, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల మధుసూధన్, నాయి బ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్న మోహన్ కుమార్, ప్రజా సంఘాల జాక్ చైర్మన్ ముంజాల భిక్షపతి,పోరిక శ్యామల్ నాయక్, టీఆర్ఎస్ నాయకులు మేరుగు సంతోష్, సామాజిక రచయిత సంద బాబు, బాసాని రామ్మూర్తి, కొండి సదానందం,రహీమోద్దీన్, అంతటి రమేష్, రామస్వామి లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

**ములుగు టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఎన్నికైన పోరిక గోవింద్‌నాయక్‌ను శ్రీ భగవాన్ బంజార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమం లో బంజారా సంఘం అధ్యక్షులు పోరిక జయరాం నాయక్, ప్రధాన కార్యదర్శి అంగోత్ రాజు నాయక్, డాక్టర్ పోరిక రవిందర్, బానోత్ దేవ్‌సింగ్, పోరిక అనంతరాం, పాల్యా సారయ్య, పోరిక శ్యామల్, బానోత్ బద్రు, కసన్‌సింగ్, రామన్న, లాల్‌సింగ్, రవి, దశరత్, మోహన్, రాజు, రమేష్, సాంబయ్య, గోవింద్ చౌహాన్‌లు పాల్గొన్నారు.




## పోడు సర్వే సక్రమంగా నిర్వహించాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16**

ఎన్నో ఏళ్లుగా పోడు సాగుదారులు ఎదుర్కోంటున్న సమస్యలపై ప్రబుత్వం ప్రస్తుతం చేపట్టిన పోడుభూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారంలో ఆదివారం గిరిజన సంఘ జిల్లా నాయకులు వజ్జా రామారావు అధ్యక్షతన జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు సాగుచేస్తున్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు ప్రబుత్వం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె సీతారాములు, పోడుగు పెంటయ్య, రాఘవులు, సూరపాక దనమ్మ, కె రామచంద్రయ్య పాల్గొన్నారు.

## చిన్నారినీ ఆశీర్వదిస్తున్న కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 16**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో ఆదివారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో గుండ్ల వినోద్‌కుమార్, ధనలక్ష్మీ దంపతుల బాబును కాంగ్రెస్ నేతలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సబ్యులు, వైరా నియోకవర్గ నేత దారావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పోటు లెనిన్, టిపిసిసి సబ్యులు దారావత్ భద్రునాయక్, వెంకన్న, మాజీ సొసైటీ సభ్యులు బజ్యా, ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ,సుదాకర్ పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ ఇంచార్జి కమీషనర్‌గా అనిత

**వైరా,అక్టోబర్16,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ ఇంచార్జి కమీషనర్‌గా మున్సిపాలిటీలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న అనితకు బాధ్యతలు అప్పగించారు. వెంకటపతిరాజు వాలంటరీ రిటైర్మెంట్ చేసిన తర్వాత 14 రోజులు ఖాళీగా ఉన్న కమీషనర్ బాధ్యతలు మున్సిపాలిటీలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న అనితను ఇంచార్జి కమీషనర్‌గా నియమించారు.

## వైరా ఇంచార్జి ఎంపిడివోగా రమాదేవి

**వైరా,అక్టోబర్16,ప్రభాతవార్త:**



వైరా ఎంపిడివోగా కొణిజర్ల ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్న రమాదేవికి వైరా ఇంచార్జి ఎంపిడివోగా బాధ్యతలు అప్పగించారు. గతంలో వైరాలో ఈవోఆర్‌డిగా విధులు నిర్వహించిన రమాదేవి వెంకటపతిరాజు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడంతో ఖాళీగా ఉన్న ఎంపిడివో బాధ్యతలను కొణిజర్ల ఎంపిడివో రమాదేవికి అప్పగించారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



పెనుబల్లి, అక్టోబర్ 16, (ప్రభాతవార్త

డిసెంబర్ 5, 6, 7 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోతిని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో చలమాల మాట్లాడుతూ ఉపాధి హామీ రోజు వారి కూలీ రూ. 600/- ఇవ్వాలని, 150 రోజులు పని కల్పించాలని, సమాన పనికి వేతనం ఇవ్వాలని, గిరిజనులకు, దళితులకు పోడు భూములకు తక్షణమే పట్టాలివ్వాలని, దళితబంధు అందరికి వర్తింపచేయాలని తదితర సమస్యలపై సభలో చర్చ జరుగుతుందని, ఈ మహాసభలను జయప్రదం చేయవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌సి కమిటి చైర్మన్ రేగు వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, పోతిని కొరయ్య, వి. బజారు, మాణిక్యమ్మ, సరస్వతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎం కార్యాలయానికి ఎమ్మెల్యే సండ్ర భూమి పూజ





సత్తుపల్లి, అక్టోబర్ 16 ,(ప్రభాతవార్త:

కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , సింగరేణి డైరెక్టర్ (పా అండ్ డబ్ల్యూ ఆపరేషన్) ఎస్. చంద్రశేఖర్‌లు భూమి పూజ చేశారు. కిష్టారం వై. జంక్షన్ సమీపంలో రూ. 5 కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సింగరేణి జీఎం కార్యాలయానికి శంకుస్థాప అనంతరం కొత్తగూడెం జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సింగరేణి మైన్‌లలో ఉత్పత్తి అయ్యే బొగ్గు కన్నా సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఉత్పత్తయ్యే బొగ్గు అత్యధికంగా నమోదవుతూ సింగరేణికే గుండెకాయల తయారైందని అన్నారు. జేవీఆర్ ఓసీ , కిష్టారం ఓసీలలో వందలాది మంది ఉద్యోగం నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కరించుకోవడానికి 60 కి. మీటర్ల దూరంలో ఉన్న జీఎం కార్యాలయానికి వెళ్లి రావడానికి ఇబ్బందిగా మారిందని, కార్మికులు, ఉద్యోగుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి సీఎండి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లి నూతన కార్యాలయం నిర్మాణానికి రూ. 5.30 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్‌లు అన్నారు. సత్తుపల్లికి జీఎం కార్యాలయం మంజూరు కావడానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎంతో కృషి చేశారని, ఈ కృషి ఎమ్మెల్యే సండ్రకే దక్కుతుందని జీఎం జక్కం రమేష్, టీబీజీకెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్‌లు అన్నారు. ముందుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్‌లకు జీఎం రమేష్, పీఓ ఎస్. వెంకటాచారిలు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు, కమిషనర్ కె. సుజాత, జెడ్పీటీసీ రామారావు, సీఐ టి. కరుణాకర్, కిష్టారం సొసైటీ అధ్యక్షులు మామిళ్లపల్లి కృష్ణయ్య, లారీ అసోసియేషన్ అధ్యక్షులు జేష్ట లక్ష్మణరావు, ఎస్ఓటూ జీఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏజీఎం సివిల్ సూర్య నారాయణ, కిష్టారం పీఓ ఎంవీ. నర్సింహారావు,డిజీఎం పర్సనల్ శ్యామ్యూల్ సుధాకర్, డీజీఎం ఎస్టేట్ ఆంజనేయ శెట్టి, ఏజీఎం ఎస్టేట్స్ బుడగం రామకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సీనియర్ పీవోలు సుధాకర్, కె. దేవదాస్, విజయ్ సంధీప్, ఫిట్ సెక్రటరీ ఎస్. శ్రీరాంమ్మూర్తి, యూనియన్ నాయకులు మురళీ, రెడ్డి, క్రాంతి, శ్రీనివాస్, రమేష్ మరియు కొత్తగూడెం ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సండ్రని సన్మానించిన టీబీజీకెఎస్ యూనియన్



సత్తుపల్లి, అక్టోబర్ 16, ప్రభావార్త:

సత్తుపల్లిలోని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవత జీఎం కార్యాలయాన్ని మంజూరు చేయించినందుకుగాను కృతజ్ఞతాభావంతో నిలువెత్తు గజమాలతో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ఆధ్వర్యంలో జేవీఆర్, కిష్టారం ఓసీల ఫిట్ సెక్రటరీలు జె. శ్రీరామ్మూర్తి, గద్దె మురళీలతో పలువురు ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి, కిష్టారం మధ్యలో వై జంక్షన్ వద్ద నూతన జీఎం కార్యాలయం భూమి పూజ అనంతరం ఎమ్మెల్యేకు సత్కారం చేయడం జరిగింది. సత్తుపల్లి, జేవీఆర్‌ఓసీ, కిష్టారం ఓసీలలో విధులు నిర్వహిస్తున్న వందలాది మంది ఉద్యోగులు, కార్మికులకు పలు సమస్యల పరిష్కారం కోసం జీఎం కార్యాలయానికి వెళ్లడానికి 60. కి. మీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఉద్యోగుల, కార్మికులు సమస్యలను అర్థం చేసుకొని ఎమ్మెల్యే సండ్ర సింగరేణి సీఎండి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లి జీఎం కార్యాలయం మంజూరుకు కృషి చేసి నిర్మాణానికి కావాల్సిన రూ. 5.30 కోట్లు నిధులు మంజూరు చేయించినందుకు గాను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతా భావంతో సన్మానించడం జరిగిందని టీబీజీకెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్,జేవీఆర్, కిష్టారం ఓసీల ఫిట్ సెక్రటరీలు జె. శ్రీరామ్మూర్తి, గద్దె మురళీలు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యూసూబు, శ్రీనివాస్,, రమేష్,, రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, అక్టోబర్ 16, ప్రభావార్త:

పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఉంటున్న రిపోర్టర్ సీహెచ్. బాలకృష్ణ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలపై చర్చించారు.

బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే సండ్ర ఆకాంక్షించారు. బాలకృష్ణను పరామర్శించిన వారిలో సీఐ టి. కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, టౌన్ కార్యదర్శి మల్లూరు అంకం రాజు, నవచైతన్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గాదె నర్సింహారెడ్డి, సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు తడికమళ్ల యోబు,శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సైదుద్దీన్, రిపోర్టర్స్ ఐ. శ్రీను, దేవా, బాలాజీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఆదివారం కల్లూరు ఇమేజ్ గార్డెన్‌లో జరిగిన పట్టణానికి చెందిన షేక్ రెహ్మాన్, హమీద దంపతుల కుమార్తె రెహానా, మహ్మద్ ఖాన్‌ల వివాహ వేడుకలో శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా ప్రతినిధి పసుమర్తి చందర్‌రావు, జట్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, సీనియర్ నాయకులు తురాబలీ, యాకూబ్, మేకల కృష్ణ, బొప్పన రామారావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, వేంసూరు సర్పంచ్ ఫైజుద్దీన్, హుస్సేన్ ఖాన్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వే సత్వరం పూర్తి చేసి హక్కు పత్రాలివ్వాలి



పెనుబల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పోడు భూముల సర్వే సత్వరం పూర్తి చేసి, హక్కు పత్రాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెముట విశ్వనాథం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పార్థసారథిపురంలో వ్యవసాయ కార్మిక సంఘం బాధ్యులతో, ఫారెస్ట్ సిబ్బందితో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా పోడు భూములకు పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సర్వేకు పూనుకుందని, సర్వే సత్వరం పూర్తిచేసి హక్కు పత్రాలిచ్చి బ్యాంక్ ఋణాలు, రైతుబంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా యంత్రాంగాన్ని పెంచి సత్వరమే పూర్తిచేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా రాములు, పదం వెంకటేశ్వర్లు, సున్నం నాగేశ్వరరావు, కుంజా చిన్నరాములు, నరసమ్మ, విజయకుమారి, కుంజా ఈదబాబు, రమణయ్య పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం క్యాంపు కార్యాలయం ప్రారంభం

సత్తుపల్లి, అక్టోబర్ 16 ,(ప్రభాతవార్త:



సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓసీల ఉద్యోగులు, కార్మికుల సౌకర్యార్థం సింగరేణి గెస్ట్‌స్ నందు ఆదివారం జీఎం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. పై రెండు ఓసీలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల యొక్క సౌకర్యార్థం,పాలనా పరమైన కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయడానికి జీఎం క్యాంపు కార్యాలయం జేవీఆర్ ఓసీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. క్యాంపు కార్యాలయంలో జీఎం జక్కం రమేష్ ఆదివారం నుంచి లాంఛనంగా తన కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. జీఎం రమేష్‌ను ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి, ఎస్ఓ టూ జీఎం శ్రీ ఎం. రమేష్, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి , కిష్టారం మేనేజర్ ముక్కపాటి వెంకటేశ్వరరావులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి విరమించుకోకపోతే ప్రతిఘటిస్తాం

## -టిఆర్ఎస్ ఎస్సీసెల్ విభాగం పాలేరు నియోజకవర్గం నేతల హెచ్చరిక

**నేలకొండపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి క్యాంప్ కార్యాలయం ముట్టడించే ప్రయత్నాలను ఎమ్మార్పీఎస్ నాయకులు విరమించుకోకపోతే అడ్డుకుని ప్రతిఘటిస్తామని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ పాలేరు నియోజకవర్గం లోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల ముఖ్య నాయకులు బచ్చలకూరి శ్రీనివాసరావు, సూరేపల్లి వేణునాథం, కుక్కల సామేలు, చాట్ల పరుశురామ్, గోపె రాము, కొప్పు ఆంజనేయులు, మానుకొండ శ్రీనివాస్, నారపాటి రమేష్, పోలెపొంగు వెంకటేశ్వర్లు, మెటు యాకయ్య తీవ్రంగా హెచ్చరించారు. ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ నందు వారు విలేకరులతో మాట్లాడారు. పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి దళితుల ఆపద్భాంధవుడని, నిరంతరం దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న శాసనసభ్యుడని వారు చెప్పారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పై కొందరు ఎమ్మార్పీస్ నాయకులు తమ స్వార్థ రాజకీయ లబ్దికోసం తప్పుడు ప్రచారాలు



చేస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఏకైక ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అని వారు అన్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వారు హితవు చెప్పారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్సైకి కొంత మంది దళిత యువకులకు జరిగిన వాగ్వాదంతో ఎమ్మెల్యేకు ఏమాత్రం సంబంధం లేదని వారు అన్నారు. ఆరోజు ఎస్సై స్రవంతి తమను కులం పేరుతో దూషించలేదని గణేష ఉత్సవ కమిటి సభ్యులు మీడియా సమావేశంలో చెప్పినా ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ విషయం పై ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. మాదిగ జాతి అవమాన పడే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు వ్యవహరిస్తోన్నారని వారు విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహయం చేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అని వారు చెప్పారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి పిలుపు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి సహయం పొందినవారేనని వారు అన్నారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం రోజున ఎస్సైతో వాగ్వాదం చేసిన గణేష్ ఉత్సవ కమిటి సభ్యుడు, దళిత యువకుడు సోడెపొంగు ప్రశాంత్ మాట్లాడుతూ 'మాభవిష్యత్‌ను ఆగం చేసే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రయత్నించవద్దని, మమ్మల్ని బదనాం చేయవద్దని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేస్తే మీ ఇళ్ళను ముట్టడిస్తామని' ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్సీ సెల్ విభాగం నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు, కొండా కనకప్రసాదు, పొట్టపింజర నాగులు, పగిడికత్తుల రాంబాబు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయినాధుని సన్నిధిలో రజతోత్సవ వేడుకలు

**-ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ పూజలు**

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆదివారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామ పరిధిలోని శ్రీ ద్వారకమయి షిరిడీ సాయి సేవా ఆలయం నందు సాయినాధుని సన్నిధిలో రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల మధ్య ఘన



స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదానాన్ని ఆమె ప్రారంభించారు.

# మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు

**-దివ్యాంగ యువకుడికి చేయూత**
**-పరీక్షా కేంద్రం వద్ద వీల్ చైర్**
**-సిఐ శ్రీనివాసరావు ఔదార్యం**

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** ఖాకీలు మేము సైతం సమాజ సేవలో ముందుంటామని నిరూపించారు. నడవలేని దివ్యాంగ యువకుడికి చేయూత అందించారు మానవత్వాన్ని చాటుకొని పోలీసులు తమ పనితీరుకు నిర్వచనాన్ని కనబరిచారు. ఆదివారం జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో ఇలాంటి అరుదైన సంఘటన ఇది. ఖమ్మం నగరంలోని నయాబజార్ విద్యాలయంలో పరీక్ష రాయటానికి ఓ దివ్యాంగ యువకుడు అక్కడికి చేరుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద తన పరిస్థితిని, లోపలికి వెళ్లటానికి తర్జన పడుతున్న తరుణంలో



పోలీసులు హుటాహుటిన దివ్యాంగుడి వద్దకు చేరుకున్నారు. పరీక్ష సమయం గడువు సమీపిస్తుండటంతో దివ్యాంగుడు కంగారుతో పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ ప్రకారం తనకు కేటాయించిన రూమ్‌ను చూసుకొని లోపలికి ఎలా వెళ్లాలో తికమకపడుతూ నిరీక్షించాడు. అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న రూరల్ సిఐ ఎం. శ్రీనివాసరావు, రఘునాథపాలెం ఎస్ఐ ఎం.రవి సమయస్ఫూర్తితో వ్యవహరించి వీల్‌చైర్‌ను తెప్పించారు. అట్టి దివ్యాంగుడుని స్వయంగా వీల్ చైర్‌లో కూర్చోబెట్టి పరీక్ష కేంద్రంలోకి తీసుకువెళ్లి మానవత్వాన్ని చూపారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పలువురు, పరీక్ష రాయటానికి విచ్చేసిన యువకుడు పోలీసులను అభినందించారు.

## ప్రభాకర్‌ను పరామర్శించిన సుజాత మంగీలాల్

**కామేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** మండలం కొత్తలింగాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పగిడిపల్లి ప్రభాకర్‌ను వైఎస్ఆర్ టిపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు,ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బానోత్ సుజాత మంగీలాల్ ఆదివారం పరామర్శించారు.రెండు రోజుల క్రితం ప్రమాదవ శాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభాకర్ తీవ్రంగా గాయపడటంతో పరామర్శించారు.ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆర్థిక సహాయం



కూడా చేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ గుండ్ల రమేష్,గుండ్ల ఆనందరావు,పగిడిపల్లి కాటయ్య తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెల పెంపకందారుల సంక్షేమమే ధ్యేయం



**నేలకొండపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ నందు గొర్రెల పెంపకందారుల సంఘం డోలీదెబ్బ ఆధ్వర్యంలో గొర్రెల రుణాలు - సంక్షేమ పథకాలు అనే అంశ పై సదస్సు జరిగింది. అంతకు ముందు రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ను స్థానిక పాత బస్టాండ్ వద్ద నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు మోటార్ బైక్ ర్యాలీతో భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సదస్సులో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంను పలువురు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సదస్సులో దూదిమెట్ల బాలరాజుయాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం రూ.12వేల కోట్లు కేటాయించిందని ఆయన చెప్పారు. గొల్ల, కురుమలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటున్నదని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో గొల్ల, కురుమల కోసం రూ.100 కోట్లతో పది ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బారి మల్సూర్‌యాదవ్, మండల నాయకులు కూరాకుల నాగేశ్వరరావు, గొలుసు రవి, మన్నె కృష్ణారావు, వాకదాని నాగేశ్వరరావు, ఎనికె జానకిరామయ్య, మెట్టెల నాగేశ్వరరావు, జటంగి వెంకన్న, యలగాల భూషయ్య, అమిరబోయిన భిక్షం, పిన్నబోయిన కోటేశ్వరరావు, దాసరి రామారావు, పేరం నాగేశ్వరరావు, మన్నె రవి, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేను సమగ్రంగా చేయాలి

**సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి**



**కామేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** పోడు భూముల సర్వేను సమగ్రంగా చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం వజ్జ రామారావు అధ్యక్షతన మండల కేంద్రమైన కామేపల్లిలో ఆదివారం నిర్వహించారు.సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి క్రిష్ణ మాట్లాడుతూ....పోడు భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని,సాగు చేస్తున్న ప్రతి రైతుకి హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు.జిల్లాలో ఉన్న ఏజన్సీ మండలాలలో ఐటీడీఏ లేకపోవడం వలన గిరిజనులకి అందవల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో తక్షణమే జిల్లాలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కారపాటి సీతారాములు, ఎల్లెబోయిన రాఘవులు,పొడుగు పెంటయ్య, కిన్నెర రామచంద్రయ్య,సూరబాక ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**







**ఖమ్మం,అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఆదివారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల, ఆర్జేసీ డిగ్రీ కళాశాల, పాండ ఎరంగాపురం జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల, బల్లేపల్లిలోని ఎస్ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ఆర్ అండ్బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రాల్లో అధికారులు తీసుకున్న బయోమెట్రిక్ హాజరు నమోదును, పరీక్ష నిర్వహణ తీరును, సిసి కెమెరాల పనితీరును, ప్రెష్కింగ్, క్లోక్ రూమ్, వైద్య శిబిరంలను పరిశీలించారు. జిల్లాలో 58 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష ప్రశాతంగా జరిగినట్లు తెలిపారు. మొత్తం 17366 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 13428 మంది (77.32శాతం) హాజరుకాగా, 3938మంది (22.68శాతం) గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీలు బస్వారెడ్డి, ప్రసన్నకుమార్, వెంకటస్వామి, చీఫ్ సూపరిటెం డెంట్లు, లైజన్ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.



## శ్రీశ్రీ కూడలిలో ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రి

**ఖమ్మం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ సర్కిల్ కూడలి వద్ద చేపడుతున్న కూడలి ఆధునీకరణ నిర్మాణ పనులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. భారీ వాహనాలు కూడా సులభంగా తిరిగేలా కూడలి ఏర్పాటు ఉండాలన్నారు. భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అధికారికి మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి పరిశీలన సమయంలో ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు తదితరులు ఉన్నారు.



## ప్రమాదంలో ప్రజాస్వామ్య వ్యవస్థ

**-బీసీ జేఏసీ చైర్మన్ రామారావు**

**స్తంభాద్రి అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యాన్ని గొంతునులపడం ద్వారా ప్రమాదంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని బీసీ జేఏసీ చైర్మన్ పాల్వంచ రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుక్కా సత్యనారాయణ, లక్ష్మినరసమ్మ షష్టిపూర్తి ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన రామారావు మాట్లాడుతూ అధికారపక్షం, ప్రతిపక్ష పార్టీలు కవల పిల్లల్లా కలుసుకోవటం వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందన్నారు. ప్రజా స్వామ్యాన్ని గొంతు నులపడంతో పాటు ప్రజాస్వా మ్యాన్ని లూటీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతిపక్ష పార్టీల నేతలు పార్టీలు మార టం, కొందరు అధికార పార్టీకి కోవర్టులతో ప్రజలు సమస్యలతో సతమతమ వుతున్నారని ఆరోపంచారు. అందువలనే కవులు, కళాకారులు, రచయితలు, మేధా వులు, ప్రజాస్వామ్య వాదులందరూ ప్రజల తరుపున గళమెత్తి నినదిస్తూ ప్రతిపక్షం లేని లోటు తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్‌తో పాటు గాజుల భారతి, గుత్తికొండ సుబ్బారావు, మువ్వా శ్రీనివాసరావు, తిరుమల్, టివి రాజు, మేకల భిక్షమయ్య, రెంటాల చిన్న హుస్సేన్, జయవాసు, బుక్కాలక్ష్మి నారాయణ, లక్ష్మినరసమ్మను ఆశీర్వదించి సన్మానించారు.

## గ్రూప్I పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్





**- పరీక్షలు ప్రశాంతంగా జరగడంపై కలెక్టర్ హర్షం**

**కొత్తగూడెం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:**

గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. పరీక్ష నర్వ్రిహణకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 23 పరీక్షా కేంద్రాల్లో 8851 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 6611 మంది హాజరయ్యారని, 2240 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. మొత్తం 74.69 శాతం ఉన్నట్లు చెప్పారు. టీఎస్‌పీఎస్సీ మార్గదర్శకాల మేరకు అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పరీక్షమెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ వినీత్ పరిశీలించారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల, పాల్వంచలోని డీఏవీ పాఠశాలలో పరీక్ష నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ప్రతిష్టాత్మక పరీక్ష నిర్వహణలో విధులు నిర్వహించిన సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా, పకడ్బందీగా నిర్వహించారని అభినందిం చారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ టీవీలను పరిశీలించారు. అంతకుముందు రెసిప్షన్ కేంద్రంలో కోడింగ్‌ను, బాక్సులను పరిశీలిం చారు. పరీక్షా కేంద్రాలు అభ్యర్థులు సుల భంగా తెలుసుకోవడానికి రూట్ మ్యాప్‌లు, హెల్ప్ డెస్కులు, బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రూప్ వన్ పరీక్ష నిర్వ హణలో విధులు నిర్వహిస్తున్న అన్నపు రెడ్డిపల్లి నాయబ్ తహసీల్దార్ రాంనరేష్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కలెక్టర్ హుటా హుటిన తన వాహనంలో కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ ఆస్పత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని, అతని ఆరోగ్య పరిస్థితిని నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు.



## జోనల్‌స్థాయి క్రీడా పోటీలు విజయవంతం అవ్వడానికి ఏర్పాట్లు పూర్తి

**-క్రీడాకారులకు వసతి,భోజన సౌకర్యం ఏర్పాటు**

**-ప్రిన్సిపాల్ దేవదాస్, గేమ్స్ కో.ఆర్డినేటర్ మాధవి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



2022-23 సంవత్సరమునకు గాను 17,18,19 తేదీల్లో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఖమ్మం, నల్గొండ జోనల్ లెవెల్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్ బాలికలకు సంబంధించి ప్రారంభమవుతున్నాయని ఐటిడిఏ ఏపీవో(జనరల్), ఇంచార్జి ఆర్సి ఓ(గురుకులం) డేవిడ్‌రాజ్ తెలిపారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పోట్రూ ఆదేశాల మేరకు సోమవారం నుండి ప్రారంభమయ్యే ఈ క్రీడలు సజావుగా జరగడానికి ఇప్పటికే పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. పోటీలకు హాజరుకానున్న బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ, దామరచర్ల, కొండమల్లేపల్లి, చింవేల, తుంగతుర్తి, మణుగూరు, సుదిమల్ల, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, వైరా, అంకంపాలెం తదితర గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు నుంచి 600 మంది బాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని, ఆర్చరీ, క్యారమ్స్, కబడ్డీ, వాలీబాల్, కోకో, టెన్నికాయిడ్, హాకీ, రేజ్‌లింగ్, బ్యాట్మెంటన్, బాక్సింగ్, హ్యాండ్ బాల్ తదితర 13 గేమ్స్‌తో పాటు అథ్లెటిక్స్ పోటీలు కూడా జరుగుతాయని ఆయన అన్నారు. క్రీడా పోటీలు నిర్వహణ కోసం క్రీడలు నిర్వహించే భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల క్రీడా ప్రాంగణమును సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసామని , క్రీడల్లో పాల్గొనే బాలికలకు ప్రత్యేక వసతి, భోజన సౌకర్యాన్ని కల్పింస్తాం అని, వివిధ క్రీడల నిర్వహణ కోసం ప్రత్యేక క్రీడా స్థలాలు ఏర్పాటు చేశామని, క్రీడలు నిర్వహించేందుకు పీడీలు, పీఈటీలు, అందరిని ఈ క్రీడలు సజావుగా జరిపి ఈ జోనల్ పోటీలు విజయవంతమయ్యేలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసాం అని, ఈ క్రీడా పోటీలు ప్రారంభోత్సవ వేడుకకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ హాజరవుతారని ఆయన అన్నారు. జోనల్ స్థాయి క్రీడా పోటీలు విజయవంతం అవ్వడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ దేవదాస్, గేమ్స్ కోఆర్డినేటర్ మాధవి తెలిపారు.

## ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే ధ్యేయం

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16ః**

ఏజెన్సీలోని మారుమూల గ్రామాల అభివృద్దే ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 కుటుంబాల వారు టీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. పల్లెల్లో మౌళిక వసతుల కల్పనకు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.